నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
ఆదివారం
12.11.2023



# భారతీయ సంస్కృతికి ప్రతిబింబం
# లక్ష్మీదేవి పూజ

# చైర్మన్‌తో ముఖాముఖి



నూకారపు సూర్యప్రకాశరావు
చైర్మన్, నేటి దిన పత్రిక సూర్య

**ఇప్పటి వరకు సీఎం కేసీఆర్ తలపెట్టిన అన్ని పనులనూ తన అదృష్ట సంఖ్య 6 అనుసరిస్తూ వచ్చారు. నూతన సెక్రటేరియట్‌లోనూ ఆయన తన కార్యాలయాన్ని ఆరో అంతస్తులోనే ఏర్పాటు చేసుకున్నారు. 2018లో ముందస్తు ఎన్నికలకు వెళ్లాలని భావించిన కేసీఆర్.. సెప్టెంబరు 6న అసెంబ్లీని రద్దు చేశారు. ఇలా ఆయన ప్రతి విషయంలోనూ లక్కీ నంబర్‌ను పాటించే కేసీఆర్.. ఈసారి ఆ సెంటిమెంట్‌ను పక్కన పెట్టారనిపిస్తోంది. మీరేమంటారు.** – వి. విజయకుమార్, హైదరాబాద్

మీరన్నది నిజమే విజయ్‌గారూ 2018 ఎన్నికల్లో 6 అదృష్ట సంఖ్య వచ్చేలా 105 మందితో అభ్యర్థులను ప్రకటించిన కేసీఆర్.. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన నాటినుంచి కేసీఆర్ అన్ని పనులనూ తన అదృష్ట సంఖ్య 6ను అనుసరిస్తూ వచ్చారు. కానీ ఈసారి మాత్రం ఆ సెంటిమెంట్‌ను పక్కన పెట్టారు.ఆగస్టు 21న మంచి ముహూర్తాలు ఉండటంతో 115 మందితో అభ్యర్థుల తొలి జాబితాను ప్రకటించడంతో ఈసారి ఎన్నికలల్లో లక్కీ నంబర్‌ను కాకుండా ముహూర్తబలం ప్రకారమే సాగుతున్నారనిపిస్తోంది.. అభ్యర్థుల ప్రకటన మొదలు నామినేషన్ వరకు లక్కీ నంబర్ కాకుండా ముహూర్త బలం ప్రకారమే ముందుకు వెళ్తున్నారు. దీంతో పాటు ఆయన నామినేషన్ వేసే విషయంలోనూ లక్కీ నెంబర్‌ను పక్కన పెట్టారు. నవంబర్ 6న కాకుండా 9న నామినేషన్ వేసేందుకు సిద్ధమయ్యారు. 9వ తేదీన ఉదయం గజ్వేల్‌లో, మధ్యాహ్నం కామారెడ్డిలో కేసీఆర్ నామినేషన్ వేయనున్నారు. ఇక అసలు ముచ్చట ఏంటంటే.. టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి లక్కీ నంబర్ 9. ఆసారి ఆయన కామారెడ్డిలో సీఎం కేసీఆర్‌పై పోటీ చేయబోతున్నారు. ప్రస్తుతం బీఆర్ఎస్ పార్టీ, కాంగ్రెస్ పార్టీల మధ్య మాటల యుద్ధం నడుస్తోంది. అయితే కేసీఆర్ లక్కీ నంబర్ అయిన 6న రేవంత్‌రెడ్డి కొడంగల లో నామినేషన్ దాఖలు చేశారు. రేవంత్ లక్కీ నంబర్ అయిన 9న కేసీఆర్ నామినేషన్ వేయబోతున్నారు. దీంతో ఒకరి లక్కీ నంబర్‌ను మరొకరు ఉపయోగించుకుంటున్నట్లు అవుతోందన్న వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి. అయితే ఈ లక్కీ నెంబర్ల తారుమారుతో ఎవరికి కలిసొస్తుందనేది ఆసక్తిగా మారింది. లక్కీ నంబర్లే తారుమారయ్యాయా? లేక అధికారం కూడా తారుమారవుతుందా చూడాలి మరి.

***అమరావతికి భూ సమీకరణ కింద భూమిలిచ్చిన రైతులకు చెందిన నివాస ప్లాట్లలో సీఆర్‌డీఏ, మంగళగిరి–తాడేపల్లి మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు రోడ్డు నిర్మాణ పనులు చేపట్టడంపై హైకోర్టు తీవ్ర అభ్యంతరం తెలపడంతో ప్రభుత్వంలో అలజడి రేగిందనిపిస్తోంది. మీరేమంటారు?*** – ఉన్నవ విక్రమరామనారాయణ, విజయవాడ

మీరన్నది నిజమనిపిస్తోంది విక్రమ్‌గారూ... ఈకేసులో నిడమర్రు–బేతపూడి రహదారి పనులు వేస్తున్న విషయాన్ని గమనించిన హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎస్ సుబ్బారెడ్డి నేతృత్వంలోని ధర్మాసనం వెంటనే నిలిపేయాలని ఆదేశించింది. రైతులకు నోటీసులు ఇవ్వకుండా.. అనుమతి లేకుండా వారి ప్లాట్లలో రోడ్లు ఎలా వేస్తారంటూ అధికారులను ప్రశ్నించింది. రైతులకు నోటీసులిచ్చి వారి వైఖరి ఏంటో తెలుసుకోవాలని ఆదేశించింది. ఈమేరకు ఉత్తర్వులిచ్చారు. అధికారులు సీఆర్‌డీఏ నిబంధనలను పాటించాల్సిందేనని హైకోర్టు తెలిపింది. రాజధాని అమరావతి కోసం భూమి ఇచ్చినందుకు తమకు ఇచ్చిన రెసిడెన్షియల్ ప్లాట్లలో అధికారులు ఏకపక్షంగా రోడ్లు ఏర్పాటు చేస్తున్నారని అనపర్తి సునీత తరఫున ఆమె తండ్రి ఉప్పుటూరి శివనాగేశ్వరరావు హైకోర్టులో లంచ్‌మోషన్ పిటిషన్ దాఖలు చేశారు. మంగళగిరి మండలం నిడమర్రు పరిధిలో 960 చదరపు గజాల్లో ఉన్న తమ ప్లాట్‌నంబరు 4004లో జోక్యం చేసుకోకుండా అధికారులను నిలువరించాలని కోరారు.రాజధాని అమరావతి మాస్టర్ ప్లాన్ నిబంధనలను అధికారులు ఉల్లంఘిస్తున్నారని పిటిషనర్ తరఫున లాయర్ వాదనలు వినిపించారు. రైతులకు చెందిన ప్లాట్లలో ఏకపక్షంగా రహదారి పనులు ప్రారంభించారన్నారు. హైకోర్టు ఫుల్ బెంచ్ ఇచ్చిన తీర్పును పట్టించుకోవడం లేదన్నారు. రైతులకు నోటీసు ఇవ్వలేదని.. ఆ వాదనలను పరిగణనలోకి తీసుకున్న న్యాయమూర్తి రోడ్డు పనులను నిలిపివేశారు.

**ఒకప్పుడు హేమా హేమీ జట్లను సైతం ఓడించిన శ్రీలంక ప్రస్తుతం.. చిన్న జట్ల చేతిలోనూ పరాజయం పాలవుతోంది. 1996 వన్డే ప్రపంచకప్ కైవసం చేసుకున్న జట్టు 2011 వన్డే వరల్డ్ కప్ లో ఫైనల్స్‌కు అర్హత సాధించింది. అయితే ప్రస్తుతం మాత్రం ఆ జట్టు పసికూనగా మారిపోయింది. మీరేమంటారు. సర్**

– జి. సంధ్యారాణి, విశాఖపట్నం

మీరన్నది నిజమే సంధ్యగారూ... ఒకప్పుడు సనత్ జయసూర్య, కుమార సంగక్కార, మహేల జయవర్ధనే, దిల్షాన్ వంటి ఆటగాళ్లతో కలకళలాడిన శ్రీలంక జట్టు వారి రిటైర్మెంట్‌తో బలహీనంగా మారింది. వారి స్థానాలను భర్తీ చేసే ఆటగాళ్లు లేకుండా పోయారు. 2011 ఫైనలిస్టులు కావడం.. అదే వేదికగా వరల్డ్ కప్ 2023లో భాగంగా నవంబర్ 2న టీమిండియా చేతిలో ఓటమి పాలవడం ప్రకంపనలు సృష్టించింది. ఈ ప్రదర్శనపై లంక జట్టుపై పెద్ద ఎత్తున విమర్శలు వచ్చాయి. ఈ నేపథ్యంలో కఠిన చర్యలు ఎదుర్కొంది. భారత్‌తో ఓటమి తర్వాత షమ్మి నేతృత్వంలోని శ్రీలంక క్రికెట్ బోర్డు రాజీనామా చేయాలంటూ పెద్ద ఎత్తున ఆందోళనలు జరిగాయి. దీంతో ఏకంగా శ్రీలంక క్రికెట్ బోర్డును రద్దు చేసి, ఏడుగురు సభ్యులతో మధ్యంతర కమిటీని ఏర్పాటు చేశారు. ఈ కమిటీకి శ్రీలంక క్రికెట్ జట్టు మాజీ కెప్టెన్ అర్జున రణతుంగను అధ్యక్షుడిగా నియమించారు.ఈ మధ్యంతర కమిటీలో ముగ్గురు రిటైర్ట్ న్యాయమూర్తులు, ఇద్దరు మహిళలు, శ్రీలంక క్రికెట్ బోర్డు మాజీ అధ్యక్షుడు ఉపలి ధర్మదాస ఉన్నారు. ఇక వన్డే ప్రపంచకప్ 2023లో 8 మ్యాచులు ఆడిన శ్రీలంక రెండు విజయాలు సాధించింది. ఇంగ్లాండ్, నెదర్లాండ్స్ జట్లను ఓడించింది. ఈ టోర్నీలో పరాజయాల రెండో హ్యాట్రిక్‌ను సాధించి టోర్నీ నుంచి నిష్క్రమించింది.

# లెజెండ్

# ఓ పరిపూర్ణ నటుడు కమలహాసన్!




విశ్వ నటుడు, సకల కళా వల్లభుడు, ప్రయోగాత్మక పాత్రలలో పరకాయ ప్రవేశం చేయడంలో తనకు తానే సాటి, ప్రపంచంలోనే వున్న అత్యుత్తమ నటులలో ఒకరుగా తన కంటూ ఓక ప్రస్థానాన్ని లిఖించుకున్నారుఈ జాతీయ ఉత్తమ నటుడు కమలహాసన్.ఆకలి రాజ్యం,ఇది కథ కాదు, మరో చరిత్ర, పుష్పక విమానం,స్వాతిముత్యం, సాగర సంగమం, నాయకుడు, భారతీయుడు, విచిత్ర సహోదరులు, భామనే సత్యభామనే, ఇంద్రుడు చంద్రుడు, దశవతారం ఇలా అనేకమైన వైవిధ్యమైన చిత్రాలతో మన తెలుగు ఇండస్ట్రీ లో తన సత్తా చాటడమే కాదు, తెలుగు సినిమా ప్రేక్షకుల మనన్నలను విశేషంగా చురగొని తమిళ,హిందీ భాషల్లో సైతం అనేక హిట్ చిత్రాలలో తన నటనా వైదుష్యాన్ని చూపిన సూపర్ స్టార్ లాంటి అగ్రశేణి నటుడు ఈ కమల్ హాసన్. ముఖ్యంగా 68 ఏళ్ల వయస్సులో సైతం విక్రమ్ సినిమాతో హిట్ కొట్టడమే కాదు,ఇప్పటికి కూడా సినిమానే ఊపిరిగా, శ్వాస గా జీవిస్తున్న అరుదైన నటుడు, ఒక్క భారతదేశమే కాదు యావత్తు ప్రపంచమే గర్వించదగ్గ మేటి నటుడు ఈ కమలహాసన్. ఈ రోజు ఆయన 68 వ పుట్టినరోజును పురస్కరించుకొని సినిమా అభిమానులం అయిన మనమందరం ఆ కళామతల్లి ముద్దుబిడ్డ అయిన జాతీయ నటుడు అయిన కమలహాసన్ గారికి ఆయన జన్మదినం అయిన ఈ ప్రత్యేక సందర్భనా మన ఆత్మీయ, అభిమాన, గౌరవ పూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేద్దాం.

ఏదిఏమైన నటనను ఓ పవిత్ర వృత్తిగా భావిస్తూ అందులో నిత్యం తరిస్తూ, జీవిస్తూ కళామతల్లి ముద్దుబిడ్డగా అనేక వైవిద్యమైన పాత్రలకు జీవం పోస్తూ ఇటు ఆశేష తెలుగు ప్రేక్షకుల చేత, అటు తమిళ, హిందీ సినిమా ప్రేక్షకుల చేత తనకే సాధ్యమైన కొన్ని రకాల పాత్రలలో పరకాయ ప్రవేశం చేయడం ద్వారా నీరాజనాలు అందుకుంటూ నటనకు వయస్సుతో సంబంధం లేదు అని నిరూపిస్తూ ఇప్పటికి యువ హీరోలతో పోటి పడుతూ, తెలుగు, తమిళ సినిమాలలో సుదీర్ఘ కాలంగా హీరోగా తన ఇమేజ్ ను ఇప్పటికి చెక్కుచెదరకుండా పదికాలాల పాటు కాపాడుకుంటున్న ఓ అరుదైన నటుడు ఈ 68 సంవత్సరాల కమలహాసన్. ఏమైనా గతంలో ' శంకర్ దర్శకత్వంలో వచ్చిన భారతీయుడు ' అనే తెలుగు సినిమా లో ఓ వీరోచితమైన పాత్రను పోషించడం ద్వారా ఓ భారీ హిట్ అందుకున్న కమల్,ఇన్ని సంవత్సరాల తర్వాత మళ్ళీ అదే కాంబినేషన్ తో తమిళ, తెలుగు భాషల్లో వస్తున్నా సీక్వెల్ చిత్రం ' భారతీయుడు – 2 ' లో కూడా ఎంతో హుషారుగా నటిస్తూ తెలుగు, తమిళ సినిమా ప్రేక్షక మహాశయుల చేత ఔరా, శెభాష్ అనిపించుకుంటున్న ఈ ఎవర్ గ్రీన్ నటుడు కమలహాసన్ 68 వ జన్మదినం అయిన ఈ ప్రత్యేక సందర్భాన్ని పురస్కరించుకొని ఇలాంటి ఆశేష తెలుగు, తమిళ సినిమా ప్రేక్షకులకు ఆశీస్సులతో, ఆ సర్వేశ్వరుని అనంత కరుణ, కృప, కటాక్షలతో మున్ముందు ఇలాంటి జన్మదినాలు మరెన్నో జరుపుకోవాలని కోట్లాది మంది తెలుగు సినిమా ప్రేక్షకులం అయిన మనమందరం మనస్ఫూర్తిగా, హృదయ పూర్వకంగా కోరుకుందాం!


**– బుగ్గన మధుసూదనరెడ్డి,**
**9000369660**





## నవ కవిత్వం

# ఆగిపోకు....



ఓ బాటసారి
ఆగిపోకు అక్కడ
సాగిపోతూనే ఉండు
ముళ్లతో నిండిన దారులు
దాటిపోవాలి
అపుడే ప్రకృతి చల్లని నీడ
కావాలి

ఓ బాటసారి
ఓ తోడు లేదు
ఓ నీడ లేదు
స్నేహితులు లేరు
బంధువులు లేరు
ఇది నీ పరీక్ష సమయం
ఇది నీకు జీవితం ఇచ్చిన
అవకాశం
మనసు మాత్రమే నీకు తోడు
మజిలీ నీకు కనుసైగ చేస్తుంది
ఎక్కడ ఆగాలో చెప్తుంది

ఓ బాటసారి
చూడు సూర్యుడు ఆగి
చూస్తున్నాడు
నీ ముందు తలవంచి
నిలుచున్నాడు
ఒక మనసున్న మనిషి
ప్రయాణం చేస్తున్నాడు
ఒక దినం భారంగా
గడిచిపోతోంది
ఒక అందమైన సాయంత్రం
కోసం ఎదురు చూస్తోంది

ఓ బాటసారి
నీ కనులు దారులపై దృష్టి
సారించాయి
నీ కనులు దీపాలై దారి
చూపిస్తున్నాయి
అందరికీ అన్నీ సమర్పించావు
నీ కొరకు ఏమి మిగుల్చకోలేదు
నీకు మిగిలింది నీ స్వప్నాలు
నీకు మిగిలింది కొన్ని జ్ఞాపకాలు
అవే నీ ఆస్తులు

ఓ బాటసారి...
ఆగిపోకు
సాగిపో...

**అరుణ డేనియల్**
**9000606889**

## లేఖలు

**ముఖచిత్ర కథనం బాగుంది**


ఈ ఆదివారం అనుబంధంలో అయ్యప్ప మాలధారణ కార్తీక మాసం నుంచొ ఆరంభ అవుతోంది. ఈ విససయంపై అనేక అంశాలను ప్రస్తావిస్తూ మంచి విశ్లేషణలో కూడిన పదాల పాదరసాన్ని అందించిన రచయితకు, ప్రచురణకర్తలైన మీకూ ధన్యవాదాలు సందర్భాను సారంగా మన పత్రికలో ప్రత్యేక వ్యాసా లు రాయించి ప్రచురిస్తున్న మీకు, సంపాదక వర్గానికి కృతజ్ఒతలు. తెలుగు భాషపైనా ఓ ప్రత్యేక కాలమ్ నిర్వహిస్తే బాగుంటుంది. భాషను మర చిపోయి బావదారిద్రంలో ఉన్న వారికి ఉ పయోగపడుతుందని నా మనవి.

**–బి మధుశేఖర్, హైదరాబాద్**

**ఘుమఘుమలు అదురుతున్నాయి**

వారం వారం భాగ్యలక్ష్మి వివిధ రకాలైన వెరైటీ వంటలు రాస్తూ, ఆరో పేజీని ఘుమఘుమలాడి స్తు న్నారు. ఆరోగ్యం, ఆనందం సమ్మి ళితంగా ఆమె చేస్తున్న ప్రయోగా లకు ధన్యవాదా లు. ఆమె నుంచి మరిన్ని కొత్త వంటల రుచులను కోరుకుంటు న్నాం. స్వీట్లు, స్నేక్స్ తయారీలోనూ కొత్త కొత్త రుచులను పరిచయం చేయాలను ఆశిస్తున్నాం.

**– వారాంతపు రజనీ, వరంగల్**




**సినిమా రివ్యూలు బాగున్నాయ్**

వారం వారం విడుదలవుతున్న చిత్రా లలో మంచి చెడ్డలను, నటీ నటులు, సాంకేతిక నిపుణుల పనితీరును అర్ధవంతంగా వివరి స్తున్న విశ్లేషకు లకు ధన్యావాదా లు. ప్రధానంగా ధియేటర్లలోకి రాకుండా ఓటిటికే పరిమితమవు తున్న సినిమా లపైనా విశ్లేషణలే చేస్తుండటం హర్షించదగ్గది.

**– ముక్కామలపద్మావతి, హైదరాబాద్**
**–శ్రీవల్లి తన్మయ్, హైదరాబాద్,**

**కథలు బాగున్నాయి**

వారం వారం ప్రచురిస్తున్న కథలు బాగున్నాయి కొత్త రచయితలకు మీరందిస్తున్న ప్రోత్సాహం బాగుంది. అలాగే రంకు ధారావాహిక మెచ్చు కోలు గా ఉంది. రచిత కథనా న్ని బాగా నడిపిస్తున్నారు. మంచి రచనలు అందిస్తున్న మీకు ధన్యవా దాలు

**– జి. సర్వేశ్వరరావు, తెనాలి**

## దివ్వ దీపాంజలి



తిమిరంలో వేకువ తెచ్చే
వెన్నెలరోజు
అమవాస్యలో వచ్చే పున్నమిరోజు


ఆశ్వయుజ మాసమున
అంధకారాన్ని తొలగించి
గోరంతదివ్వెలతో కొండంత
వెలుగులు
విస్తరించి


కార్తీకమాసానికి దీపతోరణాలతో
స్వాగతం పలికి
తెలుగు నేలను
శోభాయకాంతులతో ప్రజ్వలించి

కుముద్విత రూప ప్రమిదలలో
తైలం పోసి
ముదితల మోమున వెలుతురు
నింపి
సప్తవర్ణ జ్యోతుల కిరణ కళ్ళాపి
కలిపి
హంసవర్ణ శుభిత శోభలు
విస్తరించి
ప్రతి తెలుగింటి గడపల్లో జాబిలి
వాలినట్టు
వెన్నెల దీపాలు వరుసగా వెలిగి
పారినట్టు

సంధ్యవేళ సన్నజాజులు లోగిళ్ళలో
పూసినట్టు
అమావాస్య నిశిని మింగి నిండు
చందురుడు వెలిగినట్టు
ప్రతీ ఇల్లూ పాలపుంతలా
మారిపోయే
పర్వదినం దీ"పాలవెల్లి" దీపావళి.

**– నాగముని. యం**
**9490856185**






# సూర్య బుడత

## బాలల కథ



# ఉత్తమ శిష్యుడు!

మధురాంతకం అటవీ ప్రాంతాన్ని ఆనుకునే ఉన్న సుమితా నది తీరాన జ్ఞాన మహాముని ఆశ్రమం ఉంది. అతని వద్ద విద్యనభ్యసించే శిష్యులందరిలో సుధాముడు, విజయుడు ఇద్దరూ అన్నింటిలోనూ ముందు ఉండేవారు. ఒకరోజు మహాముని వీరిద్దరిలో ఎవరు తెలివైన వారో తెలుసుకుందాం అనుకుని వారిరువురిని పిలిచి “మీరిరువురూ అన్ని విద్యలు అభ్యసించారు ప్రతిదానిలోనూ సరి సమానంగా ఉన్నారు కానీ మీ ఇద్దరిలో ఎవరో ఒకరు ఉత్తమ శిష్యునిగా నిర్ధారించాలి కనుక మీకు నేను చివరగా ఒక పరీక్షను పెట్టదలుచుకున్నాను దానిలో ఎవరైతే విజయం సాధిస్తారో వారే ఉత్తమ శిష్యుడు” అన్నారు మహాముని దానికి సరే అన్నారు ఆ ఇద్దరు “మీరిద్దరూ ఇప్పుడు నేను చెప్పబోయే పని చేసే సందర్భంలో ఎక్కడా నా పేరును వినియోగించరాదు మీ అంతట మీరుగా ఆ పని పూర్తి చేసుకుని రావాలి “ అన్నాడు “అలాగే గురువర్యా “ అన్నారు . “చదువుకున్న పరిజ్ఞానాన్ని బట్టి మీరు నేను చెప్పే దాన్ని జాగ్రత్తగా విని పని పూర్తిచేసుకు రండి” అన్నారు “చెప్పండి గురువర్యా!” అన్నారు శిష్యులు “అది మొక్కల నుండి మొక్కల ఆధారిత పదార్థాల నుండి లభించినది కాకుండా ఉండాలి మరియు జంతువులు జంతువుల ఆధారిత పదార్థాల నుండి వచ్చినది కాకూడదు అటువంటి పదార్థం ఒకటి ఉంది దానిని తీసుకు రండి” అన్నారు గురువుగారు ఆ మాట వినగానే శిష్యులు ఇద్దరు ఒకరి ముఖం ఒకరు చూసుకున్నారు తర్వాత గురువు గారే మాట్లాడుతూ “మీరు ఈ పని కేవలం ఒక రోజులోనే పూర్తి చేయాలి అంటే రేపు ఉదయం ఈ సమయం కల్లా నాకు తెచ్చి ఇచ్చిన వారే విజేతలు” అని అన్నారు గురువుగారు ఇద్దరు ఆలోచనలో పడ్డారు. “మేము ఇప్పటికిప్పుడు ఈ అడివంతా తిరిగి మీరు చెప్పిన పదార్థాన్ని ఎక్కడ వెతికాలి గురువర్యా?”అనగా”మనసుంటే మార్గం ఉంటుంది అవన్నీ నాకు అనవసరం మీరు నేను చెప్పింది చెయ్యండి మార్గాన్ని మీరే చూసుకోండి” అన్నారు.”అలాగే గురువర్యా మాకు ఇక సెలవు ఇప్పించండి” అని సుధాముడు, విజయుడు ఇద్దరు ఆశ్రమానికి అనుకొని ఉన్న పర్ణశాలలోనికి వెళ్లి అక్కడ ఉన్న గుర్రాలలో చెరొక దానిమీద ఎక్కి ఉత్తరం వైపు సుధాముడు ,దక్షిణం వైపు విజయుడు బయలుదేరారు.

విజయుడు వెళ్లే దారిలో అనేక మొక్కలు వాటి నుంచి లభించే ఫలాలు అన్ని కనిపించాయి కానీ అవేవీ గురువుగారు చెప్పినవి కాకపోవడంతో అలానే ముందుకు సాగాడు కొంత దూరం వెళ్ళాక అడవిలో కొంతమంది ఆహార పదార్థాలను విక్రయించడం కనబడింది అక్కడ ఆగి వాటిన పరిశీలించగా అవన్నీ వృక్షాల నుంచి వచ్చినవో లేదా జంతుల నుంచి వచ్చినవో అవటంతో సాయంత్రం వరకు అలానే తిరిగి చీకటి పడుతుండగా గురువుగారు చెప్పినటువంటి పదార్థం ఏది కనిపించకపోవడంతో చివరికి ఒట్టి చేతులతోనే ఆశ్రమానికి చేరుకున్నాడు. .


సుధాముడికి కూడా వెళ్లే దారిలో అనేక మొక్కలు జంతువులు .వాటి నుంచి లభించే ఆహార పదార్థాలు కనిపించాయి కానీ అవేవీ గురువు గారు చెప్పినవి కావు దాంతో కొంత సమయం అడవిలో ఆగి ఒక చెట్టు కింద విశ్రమించి కళ్ళు మూసుకుని ప్రశాంతగా గురువుగారు చెప్పిన మాటలను ఒకసారి జ్ఞప్తికి తెచ్చుకున్నాడు తరువాత గురువుగారు చెప్పిన పాఠ్యాంశాలను మననం చేసుకోగా ఒక్కసారిగా సుధాముడికి సమాధానం దొరికింది వెంటనే క్షణం ఆలస్యం చేయకుండా గుర్రం ఎక్కి వేగంగా పయనం ప్రారంభించాడు చాలా సమయానికి తన అనుకున్న ప్రదేశం చేరుకున్నాడు కానీ అప్పటికే చీకటి పడటంతో చాలా ఇబ్బంది పడ్డాడు. ఆ తర్వాత అతి కష్టం మీద గురువుగారు చెప్పిన దానిని గుర్తించి దానిని ఒక సంచిలో తీసుకొని తిరిగి ఆశ్రమం బాట పట్టాడు. ఆశ్రమం చేరుకునేసరికి తెల్లారిపోయింది గురువుగారు చెప్పిన సమయం కంటే ముందే రావడంతో సంతోషించాడు.

శిష్యులిద్దర్నీ గమనించిన గురువు “మీ రిరువురు తెచ్చినటువంటి ఆ పదార్థాన్ని అక్కడ పెట్టండి” అన్నాడు.విజయుడు ఉట్టి చేతులతోనే నిలబడ్డాడు సుధాముడు మాత్రం తాను సంచిలో తీసుకొచ్చిన పదార్థాన్ని గురువుగారు చెప్పిన ప్రదేశంలో పెట్టాడు”విజయ నీవు మొక్కల నుంచి మరియు జంతువుల నుంచి తయారవ్వని ఆహారాన్ని గుర్తించలేదా?” అని అడగగా “క్షమించండి గురువయ్య నేను అడవంతా వెతికాను చాలా సమయం దానికోసం వెచ్చించాను అయినప్పటికీ అటువంటి పదార్థం ఏది నా దృష్టిలోకి రాలేదు. అందుకనే నేను ఒట్టి చేతులతో వచ్చాను నన్ను క్షమించండి గురువర్యా !” అన్నాడు

“సుధామ నేను చెప్పిన పదార్థాన్ని తెచ్చావా ?” ‘తెచ్చాను గురువయ్యా! అది ఆ సంచిలో ఉన్నది” అని సంచిని తీసి గురువుగారికి అందజేయగా ఆ సంచిలో ఉన్న పదార్థాన్ని చూసిన గురువుగారు “శభాష్ నీవు నేను చెప్పిన పాఠాలను వినడంతో పాటు వాటిని నిజ జీవితంలో వినియోగించడం నేర్చుకున్నావు కనుక నీవే ఉత్తమ శిష్యుడవు” అనగా అక్కడ ఉన్న విద్యార్థులు అందరూ విజయుడుతో సహా ఆ సంచి లో ఏముందోనని ఆత్రుతతో ఎదురు చూడగా ఆ మహాముని ఆ పదార్థాన్ని సంచి నుండి బయటకు తీసి చూపించగా అది ఒక లవణం (ఉప్పు ) “ఇది తినే ఆహార పదార్థం ఎలా అవుతుంది గురువర్యా?” అన్నాడు విజయుడు “నేను నిన్న మీకు చెప్పేటప్పుడే జాగ్రత్తగా వినమని చెప్పారు నేను ఆహార పదార్థం అనలేదు ఒక పదార్థం అన్నాను అయినా ఇది ఆహార పదార్థాల తయారీకి ఉపయోగపడుతుంది కనుక ఇది కూడా ఆహారంగా వినియోగించేదే అవుతుంది. ఇది మొక్కల నుంచి రాదు అదేవిధంగా జంతువుల నుంచి రాదు సముద్రంలో ఉండే ఉప్పునీటి నుంచి లభించే సహజ వనరు” అనగానే విజయుడు “క్షమించండి గురువర్యా మీరు నిన్న చెప్పిన మాటలను పూర్తిగా వినకపోవడంతో నాకు తెలిసిన విషయమే అయినను నేను సాధించలేకపోయాను “ అనగానే “చూడు విజయ ఎప్పుడైతే మనం ఎదుటి వారు చెప్పే మాటలను విని చక్కగా అవగాహన చేసుకుంటామో అప్పుడే మనకు విషయం అర్థం అవుతుంది మనం చేసే పనిలో పరిపూర్ణత లభిస్తుంది అది నీవు చేయలేకపోయావు సుధాముడు చేశాడు ఇప్పటి నుంచి అయినా మీరందరూ ఎదుటివారి చెప్పే విషయాలను క్షుణ్ణంగా విని అవగాహన చేసుకుని విజయం సాధించండి అలానే మనం నేర్చుకున్న అంశాలను జీవితానికి ఎలా వినియోగించుకోవాలో కూడా గుర్తించండి ఏది ఏమైనా మన ఆశ్రమంలో ఉన్న శిష్యులందరిలో సుధాముడే ఉత్తమ శిష్యుడు” అని అభినందనలతో ముంచెత్తారు జ్ఞాన మహాముని.

తోటి విద్యార్థులు విజయునితో సహా అందరూ సుధాముడిని మనస్ఫూర్తిగా అభినందించారు అప్పటినుండి అందరూ కూడా తాము నేర్చుకున్న ప్రతి అంశాన్ని నిజజీవితంలో ఎలా వినియోగించుకోవాలనే దృష్టితో చూడ సాగారు.

– ఏడుకొండలు కళ్ళేపల్లి
9490832338





8 Find differences

# దీపావళి స్పెషల్ వంటలు

## స్వీట్ బుల్లెట్స్



**కావలసిన పదార్థాలు:**- 1.గోధుమపిండి-అరకప్పు, 2.జీడిపప్పు పొడి-అర కప్పు, 3.పిస్తా పప్పు పొడి-అరకప్పు, 4.పాలు-600 %ఎశ్రీ%, 5.పంచదార- ఒక కప్పు, 6.ఏలకుల పొడి-అర స్పూను 7.నెయ్యి-300 గ్రాములు, 8.నువ్వుల పొడి-రెండు స్పూన్లు, 9.బీట్రూట్ జ్యూస్-అర కప్పు.

**తయారు చేయు విధానం:-** స్టవ్ మీద బాండీ పెట్టి గోధుమ పిండిని, జీడిపప్పు పొడిని, పిస్తా పప్పు పొడిని, విడివిడిగా దోరగా వేగించి ఒక బౌల్ లోకి తీసుకోవాలి. ఇప్పుడు వెడల్పు బౌల్ తీసుకొని దానిలో పాలు పోసి అడుగంటకుండా కలుపుతుండాలి. మధ్యలో బీట్రూట్ జ్యూస్ వేసి కలపాలి. దీనిలో పంచదార వేసి కరిగే వరకు కలుపుతుండాలి. పంచదార కరిగి కొద్దిగా చిక్కబడ్డాక నువ్వుల పొడి ఏలకుల పొడి వెయ్యాలి. అలాగే జీడిపప్పు, పిస్తా పప్పు పొడి, గోధుమ పిండిని,పంచదార వెయ్యాలి. ఏలకుల పొడి, నువ్వుల పొడి, నెయ్యి కూడా వేసి కలపాలి. అడుగంటకుండా కలుపుతూ బాగా దగ్గరయ్యాక తీసి పక్కన పెట్టుకోవాలి. ఇది వేడి తగ్గాక బుల్లెట్స్ లాగా మనకి కావలసిన సైజులో చేసుకుని ముందుగా పేపర్ నాప్కిన్ ప్లేట్ లో పెట్టుకొని ఆ తర్వాత గాలి చొరబడని డబ్బాలో నిలువ చేసుకోవాలి. ఈ స్వీట్ బుల్లెట్స్ చూడ్డానికి మంచి నేచురల్ కలర్ లో ఉండి రుచి చాలా బాగుంటాయి. ఆరోగ్యానికి చాలా మంచివి.

## బీట్రూట్ - సేమ్యా బాంబులు



**కావలసిన పదార్థాలు:-**1.బీట్రూట్ తురుము-అర కప్పు, 2.క్యారెట్ తురుము-అరకప్పు, 3.వేగించిన సేమియా-ఒక కప్పు, 4.కీరా తురుము-పావు కప్పు, 5.పటిక బెల్లం పొడి-ఒక కప్పు, 6.కాచిన పాలు-అర లీటరు, 7.వేగించిన జీడిపప్పు, పిస్తా పప్పు ముక్కలు-పావు కప్పు, 8. నువ్వులుంఅవిసెగింజలపొడి-రెండు స్పూన్లు, 9.ఏలకుల పొడి-అర స్పూను, 10..నెయ్యి-పావు కప్పు, 11.తేనె-రెండు స్పూన్లు, 12.నీళ్లు ఒకటిన్నర కప్పులు, 13.కొబ్బరి తురుము-పావు కప్పు.

**తయారుచేయు విధానం:-** స్టవ్ మీద వెడల్పు బౌల్ లేదా బాండిపెట్టి రెండు స్పూన్ల నెయ్యి వేసి ఒక కప్పు నీళ్లు పోసి తెర్లాక వేగించిన సేమియా క్యారెట్, బీట్రూట్, కిరా తురుములు వేసి అడుగంటకుండా కలుపుతుండలి. ఈ మిశ్రమం కొద్దిగా ఉడుకు పట్టాక పాలు, జీడిపప్పు, పిస్తా పప్పు ముక్కలు, ఏలకుల పొడి, నువ్వులు, అవిసె గింజల పొడి వేసి మిశ్రమ దగ్గరయ్యే వరకు కలుపుతుండాలి. రెండు స్పూన్ల కొబ్బరి తురుము విడిగా ఉంచుకొని మిగిలిన కొబ్బరి తురుము, పట్టిక బెల్లం పొడి, నెయ్యి వేసి బాగా కలపాలి. పది నిమిషాలు అడుగంటకుండా దగ్గరయ్యే వరకు కలిపి దించి పక్కన పెట్టుకోవాలి. ఈ బీట్రూట్ సేమియా మిశ్రమం కొద్దిగా వేడి తగ్గాక తేనె వేసి కలిపి మనకి కావలసిన సైజులో గుండ్రంగా బాంబుల్లాగా అంటే బాల్స్ లాగా చేసుకుని ప్లేట్లో పెట్టుకొని సర్వ్ చేసుకోవాలి. మంచి హెల్తీ ఇంగ్రిడియంట్స్ తో తయారైన ఈ బీట్రూట్ సేమియా బాంబులు ఆరోగ్యానికి చాలా మంచిది.

## సేమియా దద్దోజనం



**కావలసిన పదార్థాలు:**-1.వేగించిన సేమియా-రెండు కప్పులు, 2.క్యారెట్ తురుము-ఒక కప్పు, 3.కీరా తురుము-అరకప్పు, 4.టమాటా ముక్కలు-ఒక కాయ క్వాంటిటీ, 5.వేగించిన జీడిపప్పు ముక్కలు-పావు కప్పు, 6.పెరుగు- రెండున్నర కప్పులు, 7.తాలింపు గింజలు - మినప్పప్పు-ఒక స్పూను, శనగపప్పు-ఒక స్పూను, జీరా-అర స్పూను, ఆవాలు-పావు స్పూను, 8.ఎండుమిర్చి-రెండు, 9.అల్లం పచ్చిమిర్చి ముక్కలు- పావు-కప్పు,10.ఉప్పు-తగినంత,11.నీళ్లు-రెండు కప్పులు, 12.కొత్తిమీర, పుదీనా తరుగు-రెండు స్పూన్లు,13. దానిమ్మ గింజలు పావు కప్పు, 14.నూనె- రెండున్నర స్పూన్లు, 15.మిరియాల పొడి-పావు స్పూను,

**తయారు చేయు విధానం:**-స్టీలు గిన్నెలో వేగించిన సేమియా రెండు కప్పుల నీళ్లు పోసి కుక్కర్లో పెట్టి నాలుగు కూతలు రానిచ్చి దించి పక్కన పెట్టుకోవాలి. స్టవ్ మీద బాండీ పెట్టి ఒక స్పూన్ నూనె వేసి క్యారెట్, కీరా తురుములు, టమాటా ముక్కలు, జీడిపప్పు ముక్కలు వేసి ఐదు నిమిషాలు వేగించి తీసి ఉడికించిన సేమియాలో వెయ్యాలి. మరల స్టాంప్ మీద బాండీ పెట్టి తగినంత నూనె, తాలింపు గింజలు, ఎండుమిర్చి వేసి దోరగా వేగించాలి. ఇవి వేగాక అల్లం- పచ్చిమిర్చి ముక్కలు, కొత్తిమీర, కరివేపాకు వేసి రెండు నిమిషాలు వేగించి తీసి సేమియా మిశ్రమంలో వెయ్యాలి. ఇప్పుడు పెరుగు, మిరియాల పొడి, తగినంత ఉప్పు వేసి బాగా కలపాలి. ఈ వెజిటబుల్ సేమియా దద్దోజనాన్ని దానిమ్మ గింజలతో గార్నిష్ చేసుకొని నిమ్మకాయ చెట్నీతో తింటే ఆ రుచి అదరహో. ఈ వెజిటబుల్ సేమియా దద్దోజనం ఆరోగ్యానికి కూడా చాలా మంచిది.

## వెజిటేబుల్స్ భూచక్రాలు



**కావలసిన పదార్థాలు**-1. ఉడికించిన బంగాళదుంపల గుజ్జు-నాలుగు కాయల క్వాంటిటి, 2.ఉడికించిన చిలకడదుంపలు, కీర, క్యారెట్, సొరకాయ తురుములు-రెండు కప్పులు, 3.అల్లం-పచ్చిమిర్చి తరుగు-ఒకటిన్నర స్పూన్లు, 4.జీలకర్ర-ఒకటిన్నర స్పూన్లు, 5.నువ్వులు, ధనియ, జీరా పొడి- రెండు స్పూన్లు, 6. కొబ్బరి తురుము-అరకప్పు, 7. కొత్తిమీర- పుదీనా తరుగు-రెండు స్పూన్లు, 8.కాచిన పాలు-అరకప్పు, 9..నెయ్యి-మూడు స్పూన్లు, 10.గోధుమపిండి-రెండు స్పూన్లు, 11.ఉప్పు-తగినంత. 12.జీడిపప్పు-ముక్కలు రెండు స్పూన్లు.

**తయారు చేయు విధానం:**- వెడల్పు గిన్నె తీసుకొని దానిలో ఉడికించిన బంగాళదుంపల గుజ్జు, చిలకడదుంపలు, కీర, క్యారెట్, సొరకాయ తురుములు, నువ్వులు, ధనియ, జీరా పొడులు వేసి బాగా కలపాలి. స్టవ్ మీద బాండీ పెట్టి మూడు స్పూన్ల నెయ్యి, జీరా వేసి వేగాక మూడు స్పూన్లు విడిగా ఉంచుకొని మిగిలిన కొబ్బరి తురుము, అల్లం పచ్చిమిర్చి తరుగు, కొత్తిమీర-పుదీనా తరుగు, గోధుమపిండి వేసి బాగా కలపాలి ఈ మిశ్రమం రెండు నిమిషాలు వేగాక దీనిలో బంగాళదుంప మిశ్రమం గుజ్జు, జీడిపప్పు ముక్కలు, అర కప్పు పాలు పోసి బాగా కలిపి ఈ మిశ్రమం దగ్గరయ్యాక దించి పక్కన పెట్టుకోవాలి. వేడి తగ్గాక ఈ మిశ్రమాన్ని కొంచెం కొంచెంగా తీసుకొని బాల్స్ లాగా చేసి మరల భూచక్రాలు లాగా చేత్తో వత్తాలి. వీటిని సర్వింగ్ ప్లేట్ లో పెట్టుకొని కొబ్బరి తురుముతో గార్నిష్ చేసుకొని సర్వ్ చేసుకోవాలి. మంచి హెల్తీ ఇంగ్రిడియంట్స్ తో తయారైన ఈ వెజిటేబుల్స్ భూచక్రాలు రుచి అదుర్స్.

**పింగళి భాగ్యలక్ష్మి,**
**కుకరి ఎక్స్పర్ట్,**
**9704725609.**

పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు క్రింది చిరునామాకు గానీ సూర్య దినపత్రిక ఎడిటోరియల్ మెయిల్ ఐడికి గాని పంపవలసినదిగా మనవి మెయిల్ :
suryaeditpage@gmail.com

SPR publications, Surya Soudha, Plot.No: 185, M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar, Ayyappa Society Opp: Hi-Tech City, Hyderabad - 500 072.

(గమనిక: వ్యక్తిగత జాతకము అనగా వ్యక్తి పుట్టి నపుడు అతని సమయం, స్థలం, జన్మ వివరాలు ఆధారముగా నిర్మించిన జన్మకుండలి ప్రకారము వ్యక్తికి నడుస్తున్న దశలు, అంతర్దశలు ప్రధానము. గోచారం ఫలితాలు చూసుకునేటప్పుడు ప్రధానముగా వ్యక్తిగత జాతకము లోని దశ అంతర్దశలు కూడా కలిపి చూసుకోవాలి. గోచార రీత్యా రాశి ఫలాలు అశుభము గా ఉండి దోషాలు ఉన్నప్పటికీ, జననకాల దశ ఫలములు శుభము గా ఉంటే రాశి ప్రస్తుత అశుభ ఫలితాలు స్వల్పంగానే ఉంటాయి. చిన్న చిన్న పరిహారాలు పాటించి శుభ ఫలితాలు పొందగలరు)


నిర్వహణ :

స్వర్ణకంకణ సన్మానిత, జ్యోతిష్య మూడామణి, జ్యోతిర్వాస్తు ప్రజ్ఞా విశారద

డా॥ఈడ్పుగంటి పద్మజారాణి



91 9849250852,

91 7506976164

padma.suryapaper@gmail.com


# 12.11.2023 నుంచి 18.11.2023 వరకు



## మేష రాశి

అశ్విని 1,2,3,4 పాదములు , భరణి 1,2,3,4 పాదములు కృత్తిక 1వ పాదము

ఈ వారం ప్రారంభం మీలో అంతర్గతంగా ఉన్నసృజనాత్మక పెరుగుతుంది. మీ యొక్క సలహా కోసం ఆత్మీయులు, ఉన్నత వ్యక్తులు మిమ్మల్ని సంప్రదిస్తారు. మీరు ఎదురు చూస్తున్న రావలసినగుర్తింపుగౌరవం,దూరప్రదేశాలనుంచి సంతానపరమైన ఒక శుభవార్త వింటారు. ఒక కొత్త బిజినెస్ అవకాశం, స్థిరాస్తుల మీద ధనము అన్ని అందుతాయి.వాటికి విలువ పెరుగుతుంది ఆశాజనకంగా ఉంటుంది. వారము మధ్యలో కొత్త కొనుగోలు చేసేటప్పుడు మోసాలకు గురి అయ్యే అవకాశం ఉన్నందున ముఖ్యలను సంప్రదించడమేలు. దీర్ఘకాలిక పెట్టుబడులకై ఆలోచనలు చేస్తారు సమయానికి నిద్ర విశ్రాంతి ఆరోగ్యపరమైన శ్రద్ధ అవసరము. ఆకస్మిక ఖర్చులు అధికంగా ఉంటాయి. బంధుమిత్రులు కలుస్తారు వారము చివరిలో ఆత్మస్థైర్యం పెరుగుతుంది,



## వృషభరాశి

కృత్తిక 2,3,4 పాదములు ,రోహిణి 1,2,3,4 పాదములు మృగశిర 1,2 పాదములు

ప్రారంభంలోవృత్తిపరమైన బాధ్యతలు, పెద్దల ప్రశంసలు తో అభివృద్ధికరంగా ఉంటుంది. విద్యార్థులకు పోటీ పరీక్షల కోసం శ్రమ అధికంగా చేస్తారు. బంధువుల సహకారంతో ఉద్యోగ సంబంధ చర్చలు,నూతన అవకాశాలు. నిరుద్యోగులుగా ఉన్న మిత్రులకు వృత్తిపరమైన అభివృద్ధి విషయంలో మీరు సహకరిస్తారు.వృత్తికొరకు అధిక పలుకుబడి ఉన్న వ్యక్తులని కలుస్తారు వారం మధ్యలో మీలో ఉన్న సృజనాత్మకత పెరుగుతుంది.నూతన ప్రణాళికలు వేస్తారు.కొత్త ప్రదేశాలను సందర్శిస్తారు పోటీపరీక్షల కై గవర్నమెంట్ రంగంలో ప్రయత్నాలు అధికము చేస్తారు రావలసిన ధనము అందుతుంది.సంతాన విషయంలో అభివృద్ధికరంగా ఉంటుంది. ఆత్మీయుల నుంచి బహుమతులు అందుకుంటారు వారము చివరిలో ఆధ్యాత్మికంగా ఆహ్లాదకరం



## మిధున రాశి

మృగశిర 3,4 పాదములు, ఆరుద్ర 1,2,3,4 పాదములు పునర్వసు 1,2,3 పాదములు

వారం ప్రారంభంలో.వాతావరణం సందడిగా ఉంటుంది.సంతానం నకు విదేశీ విద్య అవకాశాలు కోసం ముఖ్యుల్ని సంప్రదిస్తారు. ప్రయాణాలు చేస్తారు. ఆత్మీయ సభ్యులతోనూ, తోబుట్టువులుతో కలిసి కుటుంబ సంబంధ కార్యక్రమా లలో పాల్గొంటారువారముమధ్యలో ప్రస్తుతం చేస్తున్న వృత్తిలో అధిక శ్రమ బాధ్యతలు ఉన్నప్పటికీ, నిరుత్సాహానికి గురి కాకుండా మధ్యలో వదిలేసే ఆలోచనలున్న కూడ ముందుకు వెళ్లాలి.వృత్తిపరమైన ప్రయాణాలకు అవకాశం. వృత్తి మార్పు విషయంలో తల్లితండ్రులను సంప్రదిస్తారు. మిత్రులతో కలిసి నూతన గృహ వాహన కొనుగోలు అంశముల గురించి ప్రణాళికలు వేస్తారు. వారం చివరిలో ఆరోగ్యం పై దృష్టి.



## కర్కాటక రాశి

పునర్వసు 4వ పాదము పుష్యమి 1,2,3,4 పాదములు ఆశ్లేష 1,2,3,4 పాదములు

ప్రారంభంలో మానసిక ప్రశాంతత కొంతవరకు తక్కువగా ఉంటుంది ముఖ్యమైన పనులు వాయిదా, ఆకస్మిక చికాకులు.కుటుంబము లోముఖ్యులతో వాగ్వాదములకు దూరంగా ఉండాలి.వ్యక్తిగత ఆరోగ్యం లో కొంత ఇబ్బంది, అనుకోని విమర్శలు, నిందలు ఎదుర్కోవలిసి వస్తుంది. ఆకస్మిక ప్రయాణాలు చేసేటప్పుడు సౌకర్యాల విషయంలోనూ, నూతన వ్యక్తుల పరిచయంలోనూ కొంత అసంతృప్తి. వారం మధ్యలో పుణ్యం బలాన్ని పెంచుకునే ప్రయత్నం చేస్తారు. దూర ప్రయాణములకు అవకాశము.పలుకుబడి కలిగిన మిత్రులైన రాజకీయ నాయకుల సహాకారాన్ని కోరుకుంటారు. వారంచివరిలో.వృత్తిలో అభివృద్ధి నూతన అవకాశాలు కొరకు చాలా శ్రమ పడతారు.కుటుంబములోని స్త్రీలతో అభిప్రాయ భేదములు రాకుండా మాట్లాడేటప్పుడు జాగ్రత్తగా ఉండాలి.



## సింహ రాశి

మఖ 1,2,3,4 పాదములు, పుబ్బ 1,2,3,4 పాదములు ఉత్తర 1వ పాదము

వారం ప్రారంభంలో .మీ శ్రమకు తగ్గ ఆదాయమార్గాలు పెరిగే అవకాశాలు.విద్యార్థులు తమ మిత్రుల సహకారంతో విద్యలో శ్రమకి తగిన గుర్తింపు గౌరవాన్ని పొందుతారు. పట్టుదలగా వ్యవహరించి అనుకున్న పనులు సకాలంలో పూర్తి చేస్తారు ఆకస్మిక పరిచయాలు, సంఘంలో పేరున్న నూతన వ్యక్తుల ఆహ్వానములు వారం మధ్యలో ఆకస్మిక కలహాలకు అవకాశం ఉన్నప్పటికీ ఆచితూచి అడుగు వేస్తే దాన్ని అధిగమించ గలుగుతారు. ఆత్మీయులతో మాట్లాడేటప్పుడు అభిప్రాయ బేధాలు రాకుండా జాగ్రత్తగా ఉండాలి. నూతనవృత్తికి ప్రయత్నం చేసేవారికి అవకాశములు. ఆధ్యాత్మికంగా పుణ్య బలాన్ని పెంచుకొని పోటీ పరీక్షలలో విజయం సాధించడానికి అవకాశలు. ఆరోగ్య విషయాలలో శ్రద్ధ తీసుకోవాలి. అనుకోని ఒత్తిడితో మనస చికాకు



## కన్యా రాశి

ఉత్తర 2,3,4 పాదములు, హస్త 1,2,3,4 పాదములు చిత్త 1,2 పాదములు

వారం ప్రారంభంలో ఇంట్లో ఆధ్యాత్మిక సందడి నెలకొంటుంది.కుటుంబంలోని వ్యక్తుల ఆరోగ్యం విషయంలో కొంత శ్రద్ధ తీసుకుంటారు.ఉన్నది ఉన్నట్లుగా నిక్కచ్చిగా మాట్లాడటం వల్ల ఇతరులతో కొంత ఇబ్బంది ఎదుర్కొంటారు. విద్యార్థులు పోటీలలో నెగ్గుతారు.దూర ప్రదేశముల నుంచిఆహ్వానములు. రావాల్సిన రుణములు అందుతాయి.వారం మధ్యలో ఉన్నతాధి కారుల సహకారంతో మీకు గుర్తింపు. ప్రయాణములకు అవకాశం. సంఘంలో గుర్తింపు గౌరవం పలుకుబడి కలిగిన వ్యక్తులతోనూ రాజకీయ నాయకులతోనూ. వ్యాపార అభివృద్ధి విషయంలో భాగస్వామితో చర్చలు. జీవిత భాగస్వామికి ప్రభుత్వ రంగంలో వృత్తిపరంగా అభివృద్ధికి మరియు కొత్త అవకాశములు.విద్య, వృత్తి అంశములలో స్త్రీ సంతానమునకు ఆకస్మిక అవకాశములు.



## తులారాశి

చిత్త 3,4 పాదములు స్వాతి 1,2,3,4 పాదములు , విశాఖ 1,2,3 పాదములు


ప్రారంభంలో సృజనత్మకత పెరుగుతుంది.బంధువులతోనూ మిత్రులతోనూ కలిసి ఉత్సాహంగా గడుపుతారు.ఆత్మీయ బంధుమిత్రులని కలుస్తారు.విందు వినోదాల్లో పాల్గొంటారు. కుటుంబ వాతావరణ ఆహ్లాదకరంగా ఉంటుంది. సంతానానికి సంబంధించి కొత్త నిర్ణయాలు తీసుకుంటారు. మాటకి గౌరవం పెరుగుతుంది. సంఘాల్లో పరపతి పెరుగుతుంది.గవర్నమెంట్ ట్యాక్స్ చెల్లించటం, నూతన ఋణములకు ప్రయత్నాలు, ఎదురుచూస్తున్న గవర్నమెంట్ సంబంధిత పోటీ పరీక్షల కొరకు బాగా కృషి చేస్తారు నిరుద్యోగులకు నూతన అవకాశములు మీరు చేస్తున్న వృత్తిలో తగిన గౌరవము, ఆదాయం అభివృద్ధి. ఆరోగ్య విషయంలోప్రత్యేక శ్రద్ధ అవసరము.సంతానమునకు అభివృద్ధి నూతన అవకాశాలు. చాల చురుకుగా ఉత్సాహంగా ఉంటారు



## వృశ్చిక రాశి

విశాఖ 4 పాదము అనురాధ 1,2,3,4 పాదములు, జ్యేష్ఠ 1,2,3,4 పాదములు

వారం ప్రారంభంలో గృహ సంబంధ ఖర్చులు అధికంగా ఉం టాయి,విద్యార్థులు విద్యపై శ్రద్ధ,జ్ఞాపక శక్తిని పెంచుకోవాలి. సమయాన్ని వృధా చేసుకోకుండా ప్రణాళికాపరంగా సద్వినియోగం చేసుకోవాలి.విద్య కొరకు కంప్యూటర్ మొదలైన ఎలక్ట్రానిక్ వస్తువులు కొనుగోలు, పాత వస్తువుల రిపేరు ఖర్చు ఎక్కువ చేస్తారు. దూర ప్రదేశంలో ఉన్నత విద్యా కొరకు,విద్యార్థులు దూర ప్రదేశములలో హాస్టల్ వసతికై ప్రయత్నాలు గట్టిగా చేస్తారు. వారం మధ్యలో ఆధ్యాత్మిక అంశాలలో కుటుంబంలోని స్త్రీలతో కలిసి శ్రద్ధ చూపిస్తారు. ఆకస్మిక నిర్ణయాలు తీసుకునేటప్పుడు ఆత్మీయులను సంప్రదించటమేలు.భాగస్వామితో కలసి విశ్రాంత ప్రదేశములు మరియు క్షేత్ర సందర్శనలు కొరకు ప్రణాళికలు. భాగస్వామి అభివృద్ధి విషయంలో ఉన్నత అధికారులను సంప్రదిస్తారు.



## ధనస్సు రాశి

మూల 1,2,3,4 పాదములు పూర్వాషాఢ 1,2,3,4 పాదములు ఉత్తరషాఢ 1వ పాదము

వారం ప్రారంభంలో చాలా కాలంగా వాయిదా పడుతున్న భూ సంబంధ విషయంలో ప్రయత్నాలు ముమ్మరం చేస్తారు. గృహ సంబంధం కొనుగోళ్లలోనూ, రిపేర్లలోనూ, వాహన అంశాల్లోనూ నిర్ణయాలు తీసుకుంటారు.వారసత్వ ఆస్తులు విషయంలో కొంత చికాకులు ఉంటాయి. ఇన్సూరెన్స్ మొదలైన రంగాల్లో పనిచేసే వారికివిద్యార్థులకు అనుకూలంగా ఉంటుంది.పెద్దలు,గురువుల ఆశీస్సులు అందుతాయి. ఆదాయం బాగుంటుంది.పనులు సకాలంలో జరుగుట వల్ల కొంత ప్రశాంతత ఉంటుంది. రావలసిన లాభాలను ఆకస్మికంగా అందు కుంటారు. నూతన వ్యక్తులను నమ్మి నిర్ణయాలు తీసుకోకూడదు. ఖర్చులు అధికంగా ఉంటాయి. సమయానికి విశ్రాంతి అవసరము. ఉన్నతాధికారుల మరియు రాజకీయము గా పలుకుబడి కలిగిన వ్యక్తుల సహకారం



## మకర రాశి

ఉత్తరషాఢ 2,3,4 పాదములు, శ్రవణం 1,2,3,4 పాదములు ధనిష్ఠ 1,2 పాదములు

వారం ప్రారంభంలో వృత్తిపరమైన వారితో, భాగస్వామితోనూ వాగ్వాదముల కన్నా ఆలోచించి మాట్లాడి సమస్యలు ఆదిగమించాలి.సమయాన్ని వృధా చేసుకోవద్దు. ఆకస్మిక చికాకులకు అసంతృప్తికి అవకాశం ఉన్నప్పటికీ సమయస్ఫూర్తితో దాన్ని అధిగమించే ప్రయత్నాలు చేయాలి. రావలసిన ధనము కొంత వాయిదా పడే అవకాశాలు ఉన్నాయి. వారం మధ్యలోమిత్రులు, ఉన్నత అధికారంలో గల వ్యక్తులు సహకరిస్తారు. ప్రయాణాలకు అవకాశం ఉంది. పరాక్రమం పెరుగుతుంది. కమ్యూనికేషన్ బాగుంటుంది. క్రింది వర్గం నుంచి ఆశించిన సాయం అందుతుంది. తండ్రిని పెద్దలను సంప్రదించి స్థిరాస్తుల విషయంలో కొత్త నిర్ణయాలు తీసుకుంటారు.వారం చివరిలో సమయానికి ఆహార స్వీకరణ మంచిది.



## కుంభ రాశి

ధనిష్ఠ 3,4 పాదములు శతభిషం 1,2,3,4 పాదములు, పూర్వాభాద్ర 1,2,3 పాదములు

వారం ప్రారంభంలోపట్టుదలగా శ్రమించి నిస్వార్థంగా పనులు పూర్తి చేస్తారు.వాగ్దానాలు నిలబెట్టుకునే విషయంలో, ప్రభుత్వ సంబంధ విషయాలలో కొంత ఆలస్యాలు ఆటంకాలు.గుర్తింపుగౌరవంకొంతసంతృప్తినిస్తాయి..విద్యార్థులు పోటీలలో విజయం సాధించడానికి కృషి అధికంగా చేస్తారు. మనసు ఉల్లాసంగా ఉత్సాహంగా ఉంటుంది. దూర ప్రదేశ ఆహ్వానాలు అందుకుంటారు. వారం మధ్యలోసమయానికి వృత్తికి సంబంధించిన పని ముగించి ప్రశంసలు అందుకునే ప్రయత్నం చేస్తారు. ఉన్నత అధికారులతో, రాజకీయంగా పలుకుబడి కలిగిన వ్యక్తులతో వృత్తిపరమైన ఇబ్బందులు కొంత తొలగిపోతాయి.వారంచివరిలోమనసు ప్రశాంతంగా ఉంటుంది కమ్యూనికేషన్ బాగుంటుంది. సంతానము, తోబుట్టువులు సహకరిస్తారు.



## మీనరాశి

పూర్వాభాద్ర 4 వ పాదము ఉత్తరాభాద్ర 1,2,3,4 పాదములు రేవతి 1,2,3,4 పాదములు

వారం ప్రారంభంలోవ్యక్తిగత ఆరోగ్యం విషయంలో కొంచెం ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి.సమయానికి ఆహారం, విశ్రాంతి అవసరం. సంతానము కొరకు ఇష్టమైన వస్తువులు కొనుగోలు చేయడానికి ఖర్చు అధికంగా ఉంటుంది.నిద్ర విషయా ల శ్రద్ధ అవసరం. విమర్శలకి ప్రతిస్పందన వద్దు. అసూయా పరులతో జాగర్త. మీ అభివృద్ధికు ఓర్వలేనివారితో దూరం మంచిది.విద్యార్థులకు విదేశీ అవకాశముల కొరకు చేసే ప్రయత్నాలు అధికంరీసెర్చ్ పరంగా. వారం మధ్యలోమీపై అధికారులతో సంప్రదించేటప్పుడుడు వీలైనంతప్రణాళిక,విధేయతఅవసరమువారముచివరిలోగృహ నిర్మాణ వాహన కొనుగోలు విషయంలో పెద్దలను సంప్రదించి ప్రయత్నాలుమొదలుపెడతారుపోటీల కొరకు, ప్రయాణములకు ఖర్చు ఎక్కువగా ఉంటుంది.

# భారతీయ సంస్కృతికి ప్రతిబింబం లక్ష్మీదేవి పూజ



**భారతీయ సంస్కృతికి ప్రతిబింబంగా వెలుగొందేవి భారతీయ పండుగలు. వాటిలో ఆనంద ఉత్సాహాలతో జరుపుకునే పండుగే దివ్య దీప్తుల దీపావళి. జగతిని జాగృతం చేసే చైతన్య దీప్తుల శోభావళి. నరకాసురుడనే రాక్షసుడిని సంహరించిన మరుసటి రోజు అతడి పీడ వదిలిన ఆనందంలో ప్రజలు దీపావళి చేసుకుంటారని పురాణాలు చెబుతున్నాయి. అలాగే లంకలోని రావణుడిని సంహరించి శ్రీరాముడు సతీసమేతంగా అయోధ్యకు తిరిగి వచ్చినపుడు కూడా ప్రజలు ఆనందోత్సవాల మధ్య దీపావళిని జరుపుకున్నారని రామాయణం చెపుతోంది. చీకటిని పారద్రోలుతూ వెలుగులు తెచ్చే పండుగగా, విజయానికి ప్రతీకగా దీపావళి పండుగను జరుపుకుంటారు. దీప మాళికల శోభతో వెలుగొందే గృహాంగణాలు, ఆనంద కోలాహలంతో వెల్లివిరిసే ఆబాల గోపాలం, నూతన వస్త్రాల రెపరెపలు, పిండివంటల ఘుమఘుమలు, బాణసంచా చప్పుళ్ళు, ఈ దివ్య దీపావళి సోయగాలు. ఈ పండుగ ప్రతియేటా ఆశ్వయుజ అమావాస్య రోజున వస్తుంది. సంతోషం, శ్రేయస్సు కోసం ఈ రోజున లక్ష్మీ దేవిని, గణేశుడిని పూజిస్తారు. సంతోషంగా ఉండే ఇంట్లో లక్ష్మీ దేవి నివసిస్తుందని, జీవితాంతం భక్తులపై అనుగ్రహాన్ని కురిపిస్తుందని నమ్ముతారు. దీపావళి రోజున లక్ష్మీదేవిని ఆచారాలతో పూజిస్తారు.**

త్రిమూర్తులలో ఒకరైన శ్రీమహావిష్ణువు హృదయేశ్వరి లక్ష్మి అమ్మవారు, భృగుమహర్షి కుమార్తె దుర్వాసుని శాపంతో క్షీరసాగర మథనంలో ఉద్భవించింది లక్ష్మి అమ్మవారు. ఋగ్వేద కాలంలో అదితి, రాకా, పురంధ్రి మొదలగు దేవతలను మాతృమూర్తులుగా ఆరాధించారు. అధర్వణ వేదం 'సినీవాలి' అనే దేవతను 'విష్ణుపత్ని'గా నుతించింది. వీరిలో ఏ దేవత లక్ష్మీదేవికి మాతృరూపమో తెలియడంలేదు. లక్ష్మీ దేవి గురించి వివిధ గాథలు పురాణాలలోను, ఇతిహాసాలలోను ఉన్నాయి. శ్రీ మహా విష్ణువునకు సృష్ట్యాది నుండి లక్ష్మి తోడుగానే ఉన్నదని, ఆమె నిత్యానపాయిని ఎన్నడూ విడివడనిది అని అర్థం. లక్ష్మీనారాయణులు వేరు వేరు కారని అని శ్రీవైష్ణవ సంప్రదాయంలో చెబుతారు.

పురాణాలు, ఇతిహాసాలలో లక్ష్మీ దేవి గురించి వివిధ రకాలుగా పేర్కొన్నారు. సృష్టి ఆరంభం నుంచే శ్రీమహావిష్ణువునకు లక్ష్మీదేవి తోడుగానే ఉందని, 'నిత్యానపాయిని' లక్ష్మీనారాయణులు వేరు వేరు కాదని కొందరు అంటారు. సృష్టిని పాలించడానికి విష్ణువుకు తోడుగా ఉండమని లక్ష్మీదేవిని జగన్మాత ప్రసాదించిందని దేవీ భాగవతంలో పేర్కొన్నారు. విష్ణువు శక్తికి, మాయకు కారణం లక్ష్మీ పక్కనుండటమే అంటారు. భూదేవి కూడా ఆమె మరో అంశమని చెబుతారు.

దేవీ మహాత్మ్యంలో మహాశక్తియే మహాలక్ష్మీగా చెప్పబడింది. ఆమెను అష్ట భుజ మహాలక్ష్మిగా వర్ణించారు. జైన మతంలో కూడా మహాలక్ష్మి తన భక్తులను కష్టాల నుంచి కాపాడి వారికి సిరిసంపదలను కలుగజేస్తుందని నమ్ముతారు. లక్ష్మీదేవి ఓసారి విష్ణువు నుంచి వేరు కావడంతో ఆయన శక్తి హీనుడయ్యాడు. అప్పుడు బ్రహ్మ ఆదేశాలతో భృగు మహర్షి తపస్సు చేయగా లక్ష్మీదేవి ఆయనకు కుమార్తెగా జన్మించింది. అనంతరం విష్ణువుతో వివాహం చేశాడు. కాబట్టి లక్ష్మీదేవిని 'భార్గవి' అని కూడా అంటారు.

దీపం జ్యోతి పరబ్రహ్మమ్, దీపం సర్వతమోహరమ్, దీపేన సాధ్యతే సర్వమ్, సంధ్యా దీపం నమామ్యహమ్.. ఆశ్వయుజ బహుళ చతుర్దశినే నరక చతుర్దశి అంటాం. నరక చతుర్దశి తర్వాతి రోజే దీపావళి. వరాహస్వామికి, భూదేవికి అసుర సంధ్యా సమయంలో జన్మిస్తాడు నరకుడు. లోకకంటకుడైన నరకుడు విష్ణువు చేతిలో చావులేని విధంగా తల్లి చేతిలోనే మరణించేలా భూదేవి వరం పొందుతుంది.

**దీపావళి రోజు లక్ష్మీదేవిని విధిగా పూజించాలి.**

సంపద, శ్రేయస్సుకు దేవతగా చెప్పుకునే లక్ష్మీని పూజించేటప్పుడు కొన్ని నియమాలు ఉన్నాయి. సాయంత్రం వేళలో పూజ ప్రారంభించాలి. దీపావళి ప్రతి పూజలోనూ వినాయకుడిని ఆరాధించడం సంప్రదాయం. లక్ష్మీదేవిని వినాయకుడిని కలిపి పూజిస్తారు. లక్ష్మీదేవి పూజలో భాగంగా ముందుగా పసుపుతో వినాయకుడిని పూజిస్తారు.

దీపం జ్యోతి పరబ్రహ్మమ్ , దీపం సర్వతమోహరమ్ , దీపేన సాధ్యతే సర్వమ్ , సంధ్యా దీపం నమామ్యహమ్.. ఆశ్వయుజ బహుళ చతుర్దశినే నరక చతుర్దశి అంటాం. నరక చతుర్దశి తర్వాతి రోజే దీపావళి. ఈ రోజున ప్రతి లోగిలీ దీపాలతో వెలిగిపోతుంది. వరాహస్వామికి – భూదేవికి అసుర సంధ్యా సమయంలో జన్మించిన నరకుడు తల్లి చేతిలో మాత్రమే మరణించేలా వరం పొందుతాడు.

**(మిగతా 8వ పేజీలో)**



(7వ పేజీతరువాయి)

దేవతలను వేధిస్తున్న నరకుడిని సంహరించిన రోజే నరకచతుర్దశి. ఆ ఆనందంలోనే జరపుకుంటున్నవే దీపావళి వేడుకలు. త్రిమూర్తులలో ఒకరైన శ్రీమహావిష్ణువు దేవేరి లక్ష్మీదేవి క్షీరసాగర మథనంలో ఉద్భవించింది. సృష్టి ఆది నుంచి శ్రీ మహావిష్ణువుకి లక్ష్మీ దేవి తోడుగా ఉందని పురాణాలు , ఇతిహాసాల్లో ప్రస్తావించారు. ఓ సారి లక్ష్మీదేవి విష్ణువు నుంచి వేరు కావడంతో ఆయన శక్తి హీనుడయ్యాడు. అప్పుడు బ్రహ్మ ఆదేశాలతో భృగు మహర్షి తపస్సు చేయగా లక్ష్మీదేవి ఆయనకు కుమార్తెగా జన్మించిందట. భృగు మహర్షి కుమార్తె కావడంతో భార్గవి అనికూడా పిలుస్తారు. క్షీరసాగర మథనం నుంచి ఇదే రోజు లక్ష్మీదేవి ఉద్భవించడంతో ఈరోజున లక్ష్మీఆరాధన చేసిన వారింట సిరులుపంట పండుతుందని విశ్వాసం. దీపావళి రోజు సాయంత్రం లక్ష్మీ పూజ చేసేటప్పుడు కొన్ని నియమాలు పాటించాలి. ప్రతి పూజలోనూ ముందు వినాయకుడిని ఆరాధిస్తాం. అందుకే పసుపు వినాయకుడికి ముందుగా పూజ చేసి లక్ష్మీపూజ చేసుకోవాలి. పూర్తిస్థాయిలో పూజ చేయలేని వారు పసుపు వినాయకుడిని చేసి శుక్లాంబరధరం చదివి ధూపం, నైవేద్యం, హారతి ఇచ్చినా సరిపోతుంది.

## పసుపు గణపతి పూజ

ప్రాణ ప్రతిష్ఠ:- **శుక్లాంబరధరం విష్ణుం శశివర్ణం చతుర్భుజం ప్రసన్నవదనం ధ్యాయేత్ సర్వ విఘ్నోపశాంతయే దీపత్వం బ్రహ్మరూపో సి జ్యోతిషాం ప్రభురవ్యయః సౌభాగ్యం దేహి పుత్రాంశ్చ సర్వాన్ కామాంశ్చదేహిమే**

## ఆచమనీయం

ఓం కేశవాయ స్వాహా, ఓం నారాయణాయ స్వాహా,ఓం మాధవాయ స్వాహా ,ఓం గోవిందాయ నమః ,ఓం విష్ణవే నమః ఓం మధుసూదనాయ నమః , ఓం త్రివిక్రమాయ నమః ,ఓం వామనాయ నమః , ఓం శ్రీధరాయ నమః , ఓం హృషీకేశాయ నమః, ఓం పద్మనాభాయ నమః , ఓం దామోదరాయ నమః , ఓం సంకర్షణాయ నమః , ఓం వాసుదేవాయ నమః ఓం ప్రద్యుమ్నాయ నమః , ఓం అనిరుద్ధాయ నమః ,ఓం పురుషోత్తమాయ నమః , ఓం అధోక్షజాయ నమః ఓం నారసింహాయ నమః , ఓం అచ్యుతాయ నమః , ఓం జనార్ధనాయ నమః ఓం ఉపేంద్రాయ నమః ఓం హరయే నమః ఓం శ్రీకృష్ణాయ నమః.

## గణపతికి నమస్కరించి

యశ్శివో నామరూపానభ్యాం యాదేవీ సర్వమంగళా తయోస్సంస్మరణాత్పుంసాంసర్వతో జయ మంగళం. లాభస్తేషాం జయస్తేషాం కుతస్తేషాం పరాభవ: యేషామిందీవరశ్యామో హృదయస్థోజనార్ధన: ఆపదామపహర్తారం దాతారం సర్వసంపదాం లోకాభిరామం శ్రీరామం భూయో భూయో నమామ్యహం. సర్వమంగళ మాంగళ్యే శివే సర్వార్థసాధకే శరణ్యేత్ర్యంబికే దేవి నారాయణి నమోస్తుతే.

ఈ మంత్రం చెపుతూ దేవుడిపై అక్షింతలు వేయాలి.

ఓం శ్రీలక్ష్మీ నారాయణాభ్యాం నమః ఓం ఉమామహేశ్వరాభ్యాం నమః

ఓం వాణీ హిరణ్య గర్భాభ్యాం నమః ఓం శచీపురందరాభ్యాం నమః

ఓం అరుంధతీ వశిష్ఠాభ్యాం నమః ఓం శ్రీ సితా రామాభ్యాం నమః ॥

నమస్సర్వేభ్యో మహాజనేభ్యః అయం ముహూర్త స్సుముహూర్తోస్తు॥

(క్రింది విధముగా చదువుతూ అక్షింతలు వాసన చూసి వెనుక వేసుకోవాలి)

శ్లో: ఉత్తిష్ఠంతు భూతపిశాచా: ఏతే భూమి భారకా: ఏతాషామవిరోధేనబ్రహ్మకర్మ సమారభే. (ప్రాణాయామం) ఓం భూః । ఓం భువః । ఓగ్ సువః । ఓం మహః । ఓం జనః । ఓం తపః । ఓగ్





సత్యం ।. ఓం తత్సవితుర్వరేణ్యం భర్గోదేవస్య ధీమహి ధియోయోనః ప్రచోదయాత్ ॥

॥ఓమా పోజ్యోతీరసోమృతం బ్రహ్మభూర్భువస్సువరోమ్॥

. అపవిత్రః పవిత్రోవా సర్వావస్థాంగతోపినా యః స్మరేత్పుండరీకాక్షం స బాహ్యాభ్యంతరశ్శుచిః ॥

(అని నాలుగు దిక్కులా ఉద్ధరనితో నీళ్ళు చల్లాలి.

**సంకల్పం:** మమ ఉపాత్త సమస్త దురితక్షయ ద్వారా శ్రీ పరమేశ్వర ప్రీత్యర్థం శుభేశోభనే ముహూర్తే, శ్రీ మహావిష్ణోరాజ్ఞయా ప్రవర్తమానస్య అద్య బ్రహ్మణ: ద్వితీయపరార్ధే, శ్వేతవరాహకల్పే, వైవస్వత మన్వంతరే, కలియుగే, ప్రథమపాదే, జంబూ ద్వీపే, భరతవర్షే, భరతఖండే, మేరోర్దక్షిణదిగ్భాగే, ( మీరు దగ్గరగా ఉన్న నదిని చెప్పుకోండి) నదీ సమీపే. నివాసిత గృహే అస్మిన్ వర్తమాన వ్యావహారిక, చాంద్రమానేన శ్రీ ప్లవ నామ సంవత్సరే దక్షిణాయనే వర్ష ఋతౌ భాద్రపద మాసే, శుక్ల పక్షే చతుర్థ్యాం, భృగవాసరే, శుభ నక్షత్రే, శుభయోగే శుభకరణే, ఏవంగుణ విశేషేణ విశిష్ఠాయాం, శుభతిథౌ శ్రీమాన్ ( ఇక్కడ మీ గోత్రనామాలు చెప్పుకోవాలి) ధర్మపత్నీ సమేతోహం సకుటుంబస్య క్షేమస్థైర్య విజయ అభయ ఆయురారోగ్య ఐశ్వర్యాభి వృద్ధ్యర్థం, ధర్మార్థ కామ మోక్ష చతుర్విధ ఫల పురుషార్థ సిద్ధ్యర్థం, పుత్రపౌత్రాభివృద్ధ్యర్థం సకలకార్యేషు సర్వదా దిగ్విజయసిద్ధ్యర్థం, శ్రీ వరసిద్ధి వినాయక దేవతా ముద్దిస్య శ్రీ వరసిద్ధి వినాయక దేవతాపూజాం కరిష్యే అదౌ నిర్విఘ్న పరిసమాప్త్యర్థం శ్రీ మహాగణాధిపతి పూజాం కరిష్యే. **(నీరు ముట్టుకోవాలి)**



ఆధౌ నిర్విఘ్నేన పరిసమాప్యర్థం గణాధిపతి పూజాం కరిష్యే...తదంగ కలశారాధనం కరిష్యే అని చెప్పి కలశ జలంలోగంధం, అక్షతలు, పుష్పాలు ఉంచాలి

కలశస్య ముఖే విష్ణుః కంఠే రుద్ర స్సమాశ్రితః ।

మూలే తత్ర స్థితో బ్రహ్మ మధ్యే మాతృగణాః స్మృతాః ॥

కుక్షౌతు సాగరా స్సర్వే సప్త ద్వీపా వసుంధరా ।

ఋగ్వేదో థ యజుర్వేద స్సామవేదో హ్యథర్వణః ॥

అంగైశ్చ సహితా స్సర్వే కలశాంబు సమాశ్రితాః ।

ఆయాంతు దేవ పూజార్థం సకల దురిత క్షయ కారకాః ॥

గంగేచ యమునేచైవ గోదావరి సరస్వతి

నర్మదే సింధు కావేరీ జలేస్మిన్ సన్నిధింకురు॥

( కలశలో నీటిని మీపై, పూజా ద్రవ్యాలపై చల్లాలి)

పసుపు గణపతిపై అక్షింతలు వేస్తూ చదవాలి

ఓం గణానాంత్వా గణపతిగ్ంహవామహే కవిం కవీనాం ముమమశ్రవస్తవం।

జ్యేష్టరాజం బ్రహ్మణాం బ్రహ్మణస్పత అనశ్శృణ్వన్నూతిభిస్సీద సాదనమ్.

శ్రీ మహాగణాధిపతియే నమః: ధ్యాయామి ధ్యానం సమర్పయామి.

ఆవాహయామి ఆవాహనం సమర్పయామి. నవరత్న ఖచిత స్వర్ణ సింహాసనం సమర్పయామి

. శ్రీ మహాగణాధిపతయే నమ: ధూపమాఘ్రాపయామి. దీపం దర్శయామి.

ధూపదీపనంతరం శుద్ధాచమనీయం సమర్పామి.

## నైవేద్యం

ఓం భూర్భువస్సువ:ఓం తత్సవితుర్వేణ్యం భర్గోదేవస్య ధీమహి ధియోయోన: ప్రచోదయాత్. నీళ్ళు పుష్పంతో చల్లి ఓం సత్యం త్వర్తేన పరిషించామి. పుష్పము నీటిలో ముంచి నైవేద్య పదార్థమ్ చుట్టు తిప్పాలి. ఓం అమృతమస్తు । ఓమ్ అమృతోపస్తణమసి ఓం ప్రాణాయ స్వాహా, ఓం అపానాయ స్వాహా, ఓం ఓం వ్యానాయ స్వాహా, ఓం ఉదానాయ స్వాహా, ఓం సమానాయ స్వాహా (క్రిందివిధంగా చదివి కలశములోని నీటి వదలవలెను.) మధ్య మధ్య పానీయం సమర్పణమి.

శ్రీ మహాగణాధిపతియే నమః తాంబులం సమర్పయామి

శ్రీ మహాగణాధిపతియే నమః: ఆనందకర్పూర నీరాజనం సమర్పయామి





( 8వ పేజీ తరువాయి)

పూజ చేసిన అక్షింతలు, పూలు తలపై వేసుకుని
శ్లో : యస్యస్మృతాచ నామూక్త్యా తప: క్రిమాదిషుఎన్యూనం సంపూర్ణతాం యాంతి సద్యో వందే గణాధిప | మంత్రహీనం క్రియాహీనం భక్తిహీనం గణాధిప | యత్పూజితం మయాదేవ పరిపూర్ణం తదస్తుతే. అనయా ధ్యాన అవాహనాది షోడశోపచార పూజయా భగవన్ సర్వాత్మక: శ్రీ మహాగణాధిపతి: వరదోభవతు అని ఉదకం అక్షితలను చేతిలో వేసుకుని గణపతి కాళ్ళ దగ్గర వదిలి వేయాలి.

**ఉద్వాసన**

యజ్ఞేన యజ్ఞ మయజంత దేవా: తాని ధర్మాణి ప్రధమాన్యాసన్ తేహనాకం మహిమానస్యచం తే యత్ర పూర్వే సాధ్యాస్సతి దేవా: శ్రీ మహాగణపతిం యధాస్థానం ప్రవేశయామి శోభనార్థే పునరాగమనాయచ|| పసుపు గణపతిని తమలపాకుతో తీసి పూజా మందిరం ఈశాన్య భాగంలో ఉంచవలెను.

ఇక్కడి వరకూ పసుపు గణపతి పూజ..
ఆ తర్వాత లక్ష్మీపూజ ప్రారంభించాలి.

**లక్ష్మీదేవి పూజ**

మళ్లీ ఆచమనీయం చేసి కేశవనామాలు చెప్పుకోవాలి.
పూర్వోక్త ఏవం గుణ విశేషణ విశిష్టాయాం శుభ తిథౌ శ్రీ మహాలక్ష్మీ అనుగ్రహప్రసాద సిద్ధ్యర్థం శ్రీ మహాలక్ష్మీ ప్రీత్యర్థం శ్రీ సూక్త విధనేన ధ్యాన ఆవాహనాది షోడశోపచార పూజాం కరిష్యే

**ధ్యానం**

యా సా పద్మాసనస్థా విపులకటితటీ పద్మపత్రాయతాక్షీ
గంభీరా వర్తనాభిః స్తనభర నమితా శుభ్ర వస్త్రోత్తరీయా |
లక్ష్మీర్దివ్యైర్గజేంద్రైర్మణిగణ ఖచితైస్స్నాపితా హేమకుంభైః |
నిత్యం సా పద్మహస్తా మమ వసతు గృహే సర్వమాంగళ్యయుక్తా||
లక్ష్మీం క్షీరసముద్రరాజతనయాం శ్రీరంగధామేశ్వరీమ్ |
దాసీభూతసమస్త దేవ వనితాం లోకైక దీపాంకురామ్ |
శ్రీమన్మందకటాక్షలబ్ధ విభవ బ్రహ్మేంద్రగంగాధరాం |
త్వాం త్రైలోక్య కుటుంబినీం సరసిజాం వన్దే ముకున్దప్రియామ్ ||
ఓం శ్రీ మహాలక్ష్మై నమః ధ్యాయామి |

**ఆవాహనం**

హిరణ్యవర్ణాం హరిణీం సువర్ణరజతస్రజామ్ |
చన్ద్రాం హిరణ్మయీం లక్ష్మీం జాతవేదో మ ఆవహ ||
ఓం సర్వలోకస్యజననీం శూలహస్తాం త్రిలోచనామ్ |
సర్వదేవమయీమీశాం దేవీమావాహయామ్యహమ్ ||
ఓం శ్రీ మహాలక్ష్మై నమః ఆవాహయామి |

**ఆసనం**

తాం మ ఆవహజాతవేదో లక్ష్మీమనపగామినీమ్ |
యస్యాం హిరణ్యం విన్దేయం గామశ్వం పురుషానహమ్ ||
ఓం తప్తకాంచనవర్ణాభం ముక్తామణివిరాజితమ్ |
అమలం కమలం దివ్యమాసనం ప్రతిగృహ్యతామ్ ||
ఓం శ్రీ మహాలక్ష్మై నమః నవరత్నఖచిత సువర్ణ సింహాసనం సమర్పయామి |

**పాద్యం**

అశ్వపూర్వాం రథమధ్యాం హస్తినాదప్రబోధినీమ్ |
శ్రియం దేవీముపహ్వయే శ్రీర్మాదేవీర్జుషతామ్ ||
ఓం గంగాదితీర్థసమ్భూతం గంధపుష్పాక్షతైర్యుతమ్ |
పాద్యం దదామ్యహం దేవి గృహాణాశు నమోస్తు తే ||
ఓం శ్రీ మహాలక్ష్మై నమః పాదయోః పాద్యం సమర్పయామి |

**అర్ఘ్యం**

కాంసోస్మితాం హిరణ్యప్రాకారామార్ద్రాం
జ్వలన్తీం తృప్తాం తర్పయన్తీమ్ |
పద్మే స్థితాం పద్మవర్ణాం తామిహోపహ్వయేశ్రియమ్ ||
అష్టగంధసమాయుక్తం స్వర్ణపాత్రప్రపూరితమ్ |
అర్ఘ్యం గృహాణ మద్దత్తం మహాలక్ష్మై నమోస్తు తే ||
ఓం శ్రీ మహాలక్ష్మై నమః హస్తయోః అర్ఘ్యం సమర్పయామి |

**ఆచమనీయం**

చన్ద్రాం ప్రభాసాం యశసా జ్వలన్తీం
శ్రియం లోకే దేవజుష్టాముదారామ్ |
తాం పద్మినీమీం శరణమహం ప్రపద్యే
లక్ష్మీర్మేనశ్యతాం త్వాం వృణే ||
ఓం సర్వలోకస్య యా శక్తిః బ్రహ్మావిష్ణ్వాదిభిః స్తుతా |
దదామ్యాచమనం తస్యై మహాకాళ్యై మనోహరమ్ ||
ఓం శ్రీ మహాలక్ష్మై నమః ముఖే ఆచమనీయం సమర్పయామి |
మహాలక్ష్మీదేవతాయై నమః పంచామృత స్నానం సమర్పయామి

**శుద్ధోదకస్నానం**

ఆదిత్యవర్ణే తపసోధిజాతో
వనస్పతిస్తవ వృక్షోథ బిల్వః |



తస్య ఫలాని తపసా నుదన్తు
మాయాన్తరాయాశ్చ బాహ్యా అలక్ష్మీః ||
ఆపో హిష్ఠా మయోభువస్తా న ఊర్జే దధాతన |
మహేరణాయ చక్షసే |
యో వ: శివతమో రసస్తస్య భాజయతే హ న: |
ఉశతీరివ మాతరః |
తస్మా అర్గమామవో యస్య క్షయాయ జిన్వథ |
ఆపో జనయథా చ నః |
ఓం పంచామృత సమాయుక్తం జాహ్నవీసలిలం శుభమ్ |
గృహాణ విశ్వజనని స్నానార్థం భక్తవత్సలే ||
ఓం శ్రీ మహాలక్ష్మై నమః శుద్ధోదక స్నానం సమర్పయామి |
స్నానానంతరం శుద్ధ ఆచమనీయం సమర్పయామి |

**వస్త్రం**

ఉపైతు మాం దేవసఖః కీర్తిశ్చ మణినా సహ |
ప్రాదుర్భూతోస్మి రాష్ట్రేస్మిన్
కీర్తిమృద్ధిం దదాతు మే ||
ఓం దివ్యాంబరం నూతనం హి క్షౌమంత్వతిమనోహరమ్ |
దీయమానం మయా దేవి గృహాణ జగదంబికే ||
ఓం శ్రీ మహాలక్ష్మై నమః వస్త్రయుగ్మం సమర్పయామి |

**మధుపర్కం**

కాపిలం దధి కున్దేన్దుధవలం మధుసంయుతమ్ |
స్వర్ణపాత్రస్థితం దేవి మధుపర్కం గృహాణ భోః ||
ఓం శ్రీ మహాలక్ష్మై నమః మధుపర్కం సమర్పయామి |

**ఆభరణం**

క్షుత్పిపాసామలాం జ్యేష్ఠామలక్ష్మీం నాశయామ్యహమ్ |
అభూతిమసమృద్ధిం చ సర్వాం నిర్ణుద మే గృహాత్ |
ఓం రత్నకంకణ వైఢూర్య ముక్తాహారాదికాని చ |
సుప్రసన్నేన మనసా దత్తని స్వీకురుష్వ భోః ||
ఓం శ్రీ మహాలక్ష్మై నమః ఆభరణాని సమర్పయామి |
గంధం, చందనం, పసుపు, కుంకుమ, పూలు
గంధద్వారాం దురాధర్షాం నిత్యపుష్టాం కరీషిణీ”మ్ |
ఈశ్వరీగ్ం సర్వభూతానాం తామిహోపహ్వయే శ్రియమ్ ||
శ్రీఖండాగరుకర్పూర మృగనాభిసమన్వితమ్ |
విలేపనం గృహాణాశు నమోஉస్తు భక్తవత్సలే ||
ఓం శ్రీ మహాలక్ష్మై నమః చందనం సమర్పయామి |
ఓం రక్తచందనసమ్మిశ్రం పారిజాత సముద్భవమ్ |
మయాదత్తం గృహాణాశు చందనం గంధసంయుతం ||
ఓం శ్రీ మహాలక్ష్మై నమః రక్తచందనం సమర్పయామి |
ఓం సిందూరం రక్తవర్ణం చ సిందూరతిలకప్రియే |
భక్త్యా దత్తం మయా దేవి సిందూరం ప్రతిగృహ్యతామ్ ||
ఓం శ్రీ మహాలక్ష్మై నమః సిందూరం సమర్పయామి |
కుంకుమం కామదం దివ్యం కుంకుమం కామరూపిణమ్ |
అఖండ కామసౌభాగ్యం కుంకుమ ప్రతిగృహ్యతామ్ ||
ఓం శ్రీ మహాలక్ష్మై నమః కుంకుమం సమర్పయామి |
ఓం తైలాని చ సుగంధీని ద్రవ్యాణి వివిధాని చ |
మయా దత్తాని లేపార్థం గృహాణ పరమేశ్వరి |
ఓం శ్రీ మహాలక్ష్మై నమః సుగంధి తైలం సమర్పయామి |
మనస: కామమాకూతిం వాచః సత్యమశీమహి |
పశూనాం రూపమన్నస్య మయి శ్రీః శ్రయతాం యశ: ||
ఓం మందారపారిజాతాదీన్పాటలీం కేతకీం తథా |
మరువామోగరం చైవ గృహాణాశు నమోస్తు తే |
ఓం శ్రీ మహాలక్ష్మై నమః పుష్పాణి సమర్పయామి |
ఓం విష్ణ్వాదిసర్వదేవానాం ప్రియాం సర్వసుశోభనమ్ |
క్షీరసాగరసంభూతే దూర్వాం స్వీకురు సర్వదా ||
ఓం శ్రీ మహాలక్ష్మై నమః దుర్వాః సమర్పయామి |

**పూల మాల**

కర్దమేన ప్రజాభూతా మయి సంభవ కర్దమ |
శ్రియం వాసయ మే కులే మాతర పద్మమాలినీమ్ ||
ఓం పద్మశంఖజపాపుష్పైః శతపత్రైర్విచిత్రితామ్ |
పుష్పమాలాం ప్రయచ్ఛామి గృహాణ త్వం సురేశ్వరి |

(9వ పేజీ తరువాయి)

ఓం శ్రీ మహాలక్ష్మై నమః పుష్పమాలామ్ సమర్పయామి ।

**అథాంగ పూజా**

ఓం చపలాయై నమః - పాదౌ పూజయామి ।
ఓం చంచలాయై నమః - జానునీ పూజయామి ।
ఓం కమలాయై నమః - కటిం పూజయామి ।
ఓం కాత్యాయన్యై నమః - నాభిం పూజయామి ।
ఓం జగన్మాత్రే నమః - జఠరం పూజయామి ।
ఓం విశ్వవల్లభాయై నమః - వక్షస్థలం పూజయామి ।
ఓం కమలవాసిన్యై నమః - నేత్రత్రయం పూజయామి ।
ఓం శ్రియై నమః - శిరః పూజయామి।
ఓం మహాలక్ష్మై నమః - సర్వాణ్యంగాని పూజయామి ।
అథ పూర్వాదిక్రమేణాష్టదిక్ష్వష్టసిద్ధీః పూజయేత్ ।
ఓం అణిమ్నే నమః । ఓం మహిమ్నే నమః ।
ఓం గరిమ్ణే నమః । ఓం లఘిమ్నే నమః ।
ఓం ప్రాప్త్యై నమః । ఓం ప్రాకామ్యాయై నమః ।
ఓం ఈశితాయై నమః । ఓం వశితాయై నమః ।

**ధూపం**

ఆప: సృజన్తు స్నిగ్ధాని చిక్లీత వస మే గృహే ।
ని చ దేవీం మాతరం శ్రియం వాసయ మే కులే ॥
ఓం వనస్పతిరసోత్పన్నో గంధాఢ్యస్సుమనోహరః ।
ఆఘ్రేయస్సర్వదేవానాం ధూపోయం ప్రతిగృహ్యతామ్ ।
ఓం శ్రీ మహాలక్ష్మై నమః ధూపం సమర్పయామి ।

**దీపం**

ఆర్ద్రాం పుష్కరిణీం పుష్టిం పింగలాం పద్మమాలినీమ్ ।
చన్ద్రాం హిరణ్మయీం లక్ష్మీం జాతవేదో మ ఆవహ ॥
ఓం కర్పూరవర్తిసంయుక్తం ఘృతయుక్తం మనోహరమ్ ।
తమోనాశకరం దీపం గృహాణ పరమేశ్వరి ॥
ఓం శ్రీ మహాలక్ష్మై నమః దీపం సమర్పయామి ।

**నైవేద్యం**

ఆర్ద్రాం యః కరిణీం యష్టిం సువర్ణాం హేమమాలినీమ్ ।
సూర్యాం హిరణ్మయీం లక్ష్మీం జాతవేదో మ ఆవహ ॥
ఓం నైవేద్యం గృహ్యతాం దేవి భక్ష్యభోజ్యసమన్వితమ్ ।
షడ్రసైరన్వితం దివ్యం లక్ష్మీదేవి నమోఽస్తు తే ॥
ఓం శ్రీ మహాలక్ష్మై నమః నైవేద్యం సమర్పయామి ।
ఓం భూర్భువస్సువ| తత్సవితుర్వరే”ణ్యమ్| భర్గో దేవస్య ధీమహి ।
ధియో యోన: ప్రచోదయా”త్ ||సత్యం త్వా ఋతేన పరిషించామి
(ఋతం త్వా సత్యేన పరిషించామి)
అమృతమస్తు । అమృతోపస్తరణమసి ।ఓం ప్రాణాయ స్వాహా” ।
ఓం అపానాయ స్వాహా” । ఓం వ్యానాయ స్వాహా” ।
ఓం ఉదానాయ స్వాహా” । ఓం సమానాయ స్వాహా” ।
మధ్యే మధ్యే పానీయం సమర్పయామి । అమృతాపిధానమసి ।
ఉత్తరాపోశనం సమర్పయామి । హస్తౌ ప్రక్షాళయామి ।
పాదౌ ప్రక్షాళయామి । శుద్ధాచమనీయం సమర్పయామి ।
శీతలం నిర్మలం తోయం కర్పూరేణ సువాసితమ్ ।
ఆచమ్యతాం మమ జలం ప్రసీద త్వం మహేశ్వరి ॥
ఓం శ్రీ మహాలక్ష్మై నమః ఆచమనీయం సమర్పయామి ।

**తాంబూలం**

తాం మ ఆవహ జాతవేదో లక్ష్మీమనపగామినీమ్ ।
యస్యాం హిరణ్యం ప్రభూతం
గావో దాస్యోశ్వా”న్విన్దేయం పురుషానహమ్ ॥
ఓం ఏలాలవంగకర్పూరనాగపత్రాదిభిర్యుతమ్ ।
పూగీఫలేన సంయుక్తం తాంబూలం ప్రతిగృహ్యతామ్ ॥
ఓం శ్రీ మహాలక్ష్మై నమః తాంబూలం సమర్పయామి ।
ఓం ఫలేన ఫలితం సర్వం త్రైలోక్యం సచరాచరమ్ ।
తస్మాత్ఫలప్రదానేన పూర్ణాస్సన్తు మనోరథాః ॥
ఓం శ్రీ మహాలక్ష్మై నమః ఫలం సమర్పయామి ।
ఓం హిరణ్యగర్భగర్భస్థం హేమబీజం విభావసోః ।
అనంతపుణ్యఫలదం అతః శాన్తిం ప్రయచ్ఛమే ॥
ఓం శ్రీ మహాలక్ష్మై నమః దక్షిణాం సమర్పయామి ।

**నీరాజనం**

ఆనన్దః కర్దమశ్చైవ చిక్లీత ఇతి విశ్రుతాః ।
ఋషయ: తే త్రయః పుత్రాః స్వయం శ్రీదేవి దేవతా ।
ఓం చక్షుర్దం సర్వలోకానాం తిమిరస్య నివారణమ్ ।
ఆర్తిక్యం కల్పితం భక్త్యా గృహాణ పరమేశ్వరి ।
ఓం శ్రీ మహాలక్ష్మై నమః నీరాజనం సమర్పయామి ।
నీరాజనానంతరం శుద్ధాచమనీయం సమర్పయామి ।
నమస్కరోమి ।

**మంత్రపుష్పం**

ఓం మహాదేవ్యై చ విద్మహే విష్ణుపత్నీ చ ధీమహి ।
తన్నో లక్ష్మీః ప్రచోదయాత్ ॥
ఓం కేతకీజాతికుసుమైర్మల్లికామాలతీభవైః ।
పుష్పాంజలిర్మయాదత్తస్తవప్రీత్యై నమోఽస్తు తే ॥
ఓం శ్రీ మహాలక్ష్మై నమః మంత్రపుష్పాంజలిం సమర్పయామి ।

**ఆత్మప్రదక్షిణ నమస్కారం**

యానికాని చ పాపాని జన్మాంతరకృతాని చ
తాని తాని ప్రణశ్యంతి ప్రదక్షిణ పదే పదే ।
పాపోఽహం పాపకర్మాఽహం పాపాత్మా పాపసంభవ ।
త్రాహిమాం కృపయా దేవీ శరణాగతవత్సలే ।
అన్యథా శరణం నాస్తి త్వమేవ శరణం మమ ।
తస్మాత్కారుణ్య భావేన రక్ష రక్ష మహేశ్వరీ ।
ఓం శ్రీమహాలక్ష్మైనమః ఆత్మప్రదక్షిణ నమస్కారాన్సమర్పయామి ।

**లక్ష్మీదేవి అష్టోత్తరం.. పూలు , అంక్షితలతో పూజ**

ఓం ప్రకృత్యై నమః ఓం వికృత్యై నమః ఓం విద్యాయై నమః ఓం సర్వభూతహితప్రదాయై నమః ఓం భువనేశ్వర్యై నమః ఓం శ్రద్ధాయై నమః ఓం విభూత్యై నమః ఓం సురభ్యై నమః ఓం పరమాత్మికాయై నమః ఓం పద్మాలయాయై నమః ఓం పద్మాశన్యై నమః ఓం స్వాహాయై నమః ఓం స్వధాయై నమః ఓం సుధాయై నమః ఓం ధన్యాయై నమః ఓం హిరణ్మయై నమః ఓం నిత్యపుష్టాయై నమః ఓం విభావర్యై నమః ఓం ఆదిత్యై నమ: ఓం దిత్యై నమః ఓం దీప్తాయై నమః ఓం వసుధాయై నమః ఓం వసుధారిణ్యై నమ: ఓం కమలాయై నమః ఓం కాంతాయై నమః ఓం కామాక్ష్యై నమః ఓం క్రోధసముద్భవాయై నమః ఓం అనుగ్రహప్రదాయై నమః ఓం బుద్ధ్యై నమః ఓం అనఘాయై నమః ఓం హరివల్లభాయై నమః ఓం అశోకాయై నమః ఓం అమృతాయై నమః ఓం దీప్తాయై నమః ఓం లోకశోకవినాశిన్యై నమః ఓం ధర్మనిలయాయై నమః ఓం కరుణాయై నమః ఓం లోకమాత్రే నమః ఓం పద్మప్రియాయై నమః ఓం పద్మహస్తాయై నమః ఓం పద్మాక్ష్యై నమః ఓం పద్మసుందర్యై నమః ఓం పద్మోద్భవాయై నమః ఓం పద్మముఖ్యై నమః ఓం పద్మనాభప్రియాయై నమః ఓం రమాయై నమః ఓం పద్మమలాదరాయై నమః ఓం దేవ్యై నమః ఓం పద్మిన్యై నమః ఓం పద్మగంధిన్యై నమః ఓం పుణ్యగంధిన్యై నమః ఓం సుప్రసన్నయై నమః ఓం ప్రసాదాభిముఖ్యై నమః ఓం ప్రభాయై నమః ఓం చంద్రవదనాయై నమః ఓం చంద్రాయై నమః ఓం చంద్రసహోదర్యై నమః ఓం చతుర్భుజాయై నమః ఓం చంద్రరూపాయై నమః ఓం ఇందిరాయై నమః ఓం ఇందు శీతలాయై నమః ఓం ఆహ్లోదజనన్యై నమః ఓం పుష్ట్యై నమః ఓం శివాయై నమః ఓం శివకర్యై నమః ఓం సత్యై నమః ఓం విమలాయై నమః ఓం విశ్వజనన్యై నమః ఓం పుష్ట్యై నమః ఓం దారిద్రనాశిన్యై నమః ఓం ప్రీతిపుష్కరిణ్యై నమః ఓం శాంతాయై నమః ఓం శుక్లమాల్యాంబరాయై నమః ఓం శ్రియై నమః ఓం భాస్కర్యై నమః ఓం బిల్వనిలయాయై నమః ఓం వరారోహాయై నమః ఓం యశస్విన్యై నమః ఓం వసుంధరాయై నమః ఓం ఉదారాగ్యై నమః ఓం హేమమాలిన్యై నమః ఓం హరిణ్యై నమః ఓం ధనధాన్యకర్యై నమః ఓం సిద్ధ్యై నమః ఓం స్త్రైణసౌమ్యాయై నమః ఓం శుభప్రదాయై నమః ఓం నృపవేశ్మగతానందాయై నమః ఓం వరలక్ష్మ్యై నమః ఓం వసుప్రదాయై నమః ఓం శుభాయై నమః ఓం హిరణ్యప్రాకారాయై నమః ఓం సముద్రతనయాయై నమః ఓం జయాయై/మంగళాయై నమః ఓం దేవ్యై నమః ఓం విష్ణువక్షస్థలస్థితాయై నమః ఓం విష్ణుపత్న్యై నమః ఓం ప్రసన్నాక్ష్యై నమః ఓం నారాయణ సమాశ్రితాయై నమః ఓం దారిద్ర్య ధ్వంసిన్యై నమః ఓం దేవ్యై నమః ఓం సర్వోపద్రవవారిణ్యై నమః ఓం నవదుర్గాయై నమః ఓం మహాకాళ్యై నమః ఓం బ్రహ్మవిష్ణుశివాత్మికాయై నమః ఓం త్రికాలజ్ఞానసంపన్నాయై నమః

**ప్రార్థనా**

ఓం సురాసురేంద్రాదికిరీటమౌక్తికై-
-ర్యుక్తం సదా యత్తవపాద కంజనమ్ ।
పరావరం పాతు వరం సుమంగళం
నమామి భక్త్యా తవ కామసిద్ధయే ॥
భవాని త్వం మహాలక్ష్మి సర్వకామప్రదాయినీ ।
సుపూజితా ప్రసన్నాస్యాన్మహాలక్ష్మై నమోఽస్తు తే ।
నమస్తే సర్వదేవానాం వరదాసి హరిప్రియే ।
యా గతిస్త్వత్ప్రపన్నానాం సా మే భూయాత్త్వదర్చనాత్ ॥
ఓం శ్రీ మహాలక్ష్మై నమః ప్రార్థనా నమస్కారాన్ సమర్పయామి ।

**సర్వోపచారాలు**

ఓం శ్రీ మహాలక్ష్మై నమః ఛత్రం ఆచ్ఛాదయామి ।
ఓం శ్రీ మహాలక్ష్మై నమః చామరైర్వీజయామి ।
ఓం శ్రీ మహాలక్ష్మై నమః నృత్యం దర్శయామి ।
ఓం శ్రీ మహాలక్ష్మై నమః గీతం శ్రావయామి ।
ఓం శ్రీ మహాలక్ష్మై నమః ఆందోళికాన్నారోహయామి ।
ఓం శ్రీ మహాలక్ష్మై నమః అశ్వానారోహయామి ।
ఓం శ్రీ మహాలక్ష్మై నమః గజానారోహయామి ।
సమస్త రాజ్ఞీయోపచారాన్ దేవ్యోపచారాన్ సమర్పయామి ।

**ప్రదక్షిణ :**

యానకాని చ పాపాని జన్మాంతర కృతాని చ
తాని తాని ప్రణశ్యంతి ప్రదక్షిణ పదేపదే
పాపోహం పాపకర్మాహం పాపాత్మ పాపసంభవ
త్రాహిమాం కృపయా దేవి శరణాగత వత్సల
అన్యథా శరనం నాస్తి త్వమేవ శరణం మమ
తస్మాత్ కారుణ్య భావేన రక్ష మహేశ్వరి
శ్రీలక్ష్మీదేవ్యై నమః ఆత్మప్రదక్షిణ నమస్కారాన్ సమర్పయామి.

**సాష్టాంగ నమస్కారం :**

నమస్తే లోకజనని నమస్తే విష్ణు వల్లభే పాహిమాం । భక్తవరదే శ్రీలక్ష్మ్యైతే నమో నమః । శ్రీలక్ష్మీదేవ్యై నమః సాష్టాంగనమస్కారన్ సమర్పయామి

**క్షమా ప్రార్థన**

యస్య స్మృత్యాచ నామోక్త్యా తపః పూజా క్రియాదిషు ।
న్యూనం సంపూర్ణతాం యాతి సద్యోవందే తమచ్యుతమ్ ॥
మంత్రహీనం క్రియాహీనం భక్తిహీనం మహేశ్వరీ ।
యత్పూజితం మయాదేవీ పరిపూర్ణం తదస్తుతే ॥
అనయా శ్రీసూక్త విధాన పూర్వక ధ్యాన ఆవాహనాది షోడశోపచార పూజయా భగవతీ సర్వాత్మికా శ్రీ మహాలక్ష్మై సుప్రీతా సుప్రసన్నా వరదా భవంతు ॥

**తీర్థప్రసాదం**

అకాలమృత్యహరణం సర్వవ్యాధినివారణం ॥
సమస్తపాపక్షయకరం శ్రీ మహాలక్ష్మీ పాదోదకం పావనం శుభం ।
శ్రీ మహాలక్ష్మై నమః ప్రసాదం శీరసా గృహ్ణామి ఎ
(అమ్మవారి దగ్గర పూజ చేసిన పూలుతీసుకుని, అక్షతలు తలపై వేసుకోవాలి)

**ఓం శాంతిః శాంతిః శాంతిః**

**- సేకరణ శ్రీవల్లి తన్మయి, హైదరాబాద్**

# సినిమా రివ్యూ

పోసాని కృష్ణమురళి ప్రధాన పాత్రలో నటించిన సినిమా 'అనుకున్నవన్నీ జరగవు కొన్ని'. కొంత విరామం తర్వాత ఫుల్ లెంగ్త్ పాత్రలో ఆయన తెరపై కనిపించిన చిత్రమిది. శ్రీరామ్ నిమ్మల, కలపాల మౌనిక జంటగా నటించారు. బబ్లూ మాయ్య మరో ప్రధాన పాత్ర చేశారు.



**కథ :**

కార్తీక్ (శ్రీరామ్ నిమ్మల) ఈతరం కుర్రాడు. ఉద్యోగం ఏమీ లేదు. స్నేహితులు, సరదాలు అంటూ జీవితం వెళ్లదీస్తుంటాడు. ఒకానొక సందర్భంలో అతడికి 30 లక్షల రూపాయలు అవసరం అవుతాయి. స్నేహితులను అడిగితే ఒక్కరు కూడా రూపాయి ఇవ్వరు. చివరికి కాల్ బాయ్ గా మారతాడు. ఓ బుకింగ్ పని మీద వెళ్లిన అతడికి పెద్ద షాక్ తగులుతుంది. ఓ మహిళ హత్యకు గురి అవుతారు. ఎవరో పీక మీద కోస్తారు. మరోవైపు మధు (కలపాల మౌనిక) కూడా అంతే! డబ్బు కోసం కాల్ గాళ్ గా మారుతుంది. ఆమెదీ సేమ్ సిట్యువేషన్. ఆమెను బుక్ చేసుకున్న వ్యక్తి హత్యకు గురి అవుతాడు.రెండు హత్యల వెనుక ఏమైనా సంబంధం ఉందా? కాల్ బాయ్ కార్తిక్, కాల్ గాళ్ మధు ఎలా కలిశారు? ప్రేమలో ఎలా పడ్డారు? వాళ్ళ కథలు ఏమిటి? వాళ్ళిద్దరితో మండేలా (బబ్లూ మాయ్య), అతని అన్నయ్య నెల్సన్ (పోసాని కృష్ణమురళి)కి ఉన్న సంబంధం ఏంటి? పోలీసులు ఈ కేసులను ఎలా సాల్వ్ చేశారు? అనేది సినిమా.

**విశ్లేషణ :**

ప్రేమ, కామం మధ్య ఓ గీత ఉంటుంది. స్క్రీన్ మీద లవ్ మేకింగ్, లస్ట్ సీన్స్ మధ్య డిఫరెన్స్ ఉంటుంది. అలాగే... కాన్సెప్ట్ అండ్ కామెడీకి కూడా! దర్శకుడు జి భరత్ ఎంపిక చేసుకున్న కాన్సెప్ట్ %డ% కథను కలవాలనుకుంటే లస్ట్ సీన్స్, రొమాంటిక్ కామెడీతో నింపేయవచ్చు. కానీ, ఆయన ఆ విధంగా చేయలేదు. అందుకు మెచ్చుకోవాలి. హీరోయిన్లను కాల్ గాళ్ / వేశ్య పాత్రల్లో చూపించిన సినిమాలు తెలుగులో చాలా ఉన్నాయి. బట్, ఫర్ ఏ ఛేంజ్... హీరో కాల్ బాయ్ అయితే? కాన్సెప్ట్ తీసుకుని చేసిన చిత్రమిది. ఆ నేపథ్యంలో వచ్చే సన్నివేశాలు సినిమాను కొంచెం కొత్తగా మార్చాయి. 'అనుకున్నవన్నీ జరగవు కొన్ని'లో సిట్యువేషనల్ ఫన్ ఎక్కువ. ఆ కామెడీకి క్రైమ్ ఎలిమెంట్ యాడ్ చేశారు. కథను ఆసక్తిగా ముందుకు తీసుకు వెళ్లారు. 'అనుకున్నవన్నీ జరగవు కొన్ని'లో కాన్సెప్ట్ %డ% సిట్యువేషనల్ ఫన్ మీద ఎక్కువ నమ్మకం పెట్టుకున్న దర్శక నిర్మాత సందీప్ ఫస్టాఫ్ మీద సరిగా కాన్సంట్రేట్ చేయలేదు. అసలు కథలోకి వెళ్ళడానికి ముందు వచ్చే సన్నివేశాలు రొటీన్. పైగా, అవి కూడా సోసోగా ఉన్నాయి. ఒక్కసారి కథలోకి వెళ్లిన తర్వాత కొన్ని లాజిక్స్ మిస్ అయినా మేజిక్ చేస్తూ సస్పెన్స్ మైంటైన్ చేశారు. పోసాని కామెడీతో నవ్వించారు. క్రైమ్ ఎలిమెంట్ %డ% ఇన్వెస్టిగేషన్ మీద ఇంకాస్త వర్క్ చేసి ఉంటే బావుండేది. గిడియన్ కట్ట సంగీతం ఓకే. సినిమాటోగ్రఫీ పర్వాలేదు. చిన్న సినిమా అయినా సరే మంచి అవుట్ పుట్ ఇచ్చారు. రన్ టైమ్ రెండు గంటల లోపే ఉండటం మరో ప్లస్ పాయింట్.

**నటీనటులు ఎలా చేశారంటే... :**

పోసాని కృష్ణమురళిది టిపికల్ డైలాగ్ డెలివరీ %డ% యాక్టింగ్. క్యారెక్టర్ టెన్షన్ పడే సన్నివేశాల్లో ఆయన సీరియస్ అవుతుంటే స్క్రీన్ ముందు కూర్చున్న ప్రేక్షకులకు నవ్వు వస్తుంది. అటువంటి సీన్లు ఈ సినిమాలో చాలా ఉన్నాయి. పోసాని టిపికల్ కామెడీ టైమింగ్, బబ్లూతో ఆయన కాంబినేషన్ సీన్లు నవ్విస్తాయి. యూట్యూబర్ బబ్లూ కూడా బాగా చేశారు.

ఈతరం కుర్రాడి పాత్రకు హీరో శ్రీరామ్ నిమ్మల లుక్స్, యాటిట్యూడ్ బాగానే సెట్ అయ్యాయి. సిట్యువేషనల్ ఫన్ సీన్స్ బాగా చేశారు. హీరోయిన్ మౌనిక లుక్స్ గాళ్ నెక్స్ట్ డోర్ అన్నట్టు ఉన్నాయి. కాల్ గాళ్ పాత్రకు ఆమె మిస్ ఫిట్ అనిపిస్తుంది. గౌతమ్ రాజు, 'మిర్చి' హేమంత్, కిరీటి దామరాజు తదితరులు తమ పాత్రలకు న్యాయం చేశారు.

**చివరగా చెప్పేది ఏంటంటే... :**

కొత్త కాన్సెప్ట్‌తో కూడిన కథలు, క్రైమ్ కామెడీని ఇష్టపడే ప్రేక్షకులు ఎటువంటి అంచనాలు పెట్టుకోకుండా వెళితే ఎంజాయ్ చేయవచ్చు. పోసాని కామెడీ కోసం ఓ లుక్ వేయవచ్చు.

---

దర్శకుడిగా పరిచయమైన 'పెళ్లి చూపులు', ఆ తర్వాత తీసిన 'ఈ నగరానికి ఏమైంది' సినిమాలతో ప్రేక్షకులలో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు తరుణ్ భాస్కర్. ఆయన దర్శకత్వం వహించిన తాజా సినిమా 'కీడా కోలా'. క్రైమ్ కామెడీ నేపథ్యంలో తీశారు. ఈ సినిమా ఎలా ఉంది? ఏమిటి?




**కథ :**

వాస్తు (చైతన్య రావు) తల్లిదండ్రులు రోడ్డు ప్రమాదంలో మరణించడంతో... చిన్నప్పటి నుంచి తాతయ్య (వరదరాజులు) సంరక్షణలో పెరిగి పెద్దవాడు అవుతాడు. బొమ్మ విషయంలో కోటి రూపాయల నష్ట పరిహారం ఇవ్వమని ఉద్యోగం ఇచ్చిన బాస్ కోర్టులో కేసు వేస్తాడు. చేతిలో చిల్లిగవ్వ లేని వాస్తు తరఫున స్నేహితుడు లాంచమ్ (రాగ్ మయూర్) కేసు వాదిస్తూ ఉంటాడు. ఓ రోజు 'కీడా కోలా' కూల్ డ్రింక్ కొంటే... అందులో బొద్దింక (కాక్రోచ్) ఉంటుంది. అప్పుడు లాంచమ్ పెద్ద ప్లాన్ వేస్తాడు. కీడా కోలా కంపెనీ మీద కేసు వేసి కోటి రూపాయలు రాబట్టాలని లాంచమ్ పథకం రచిస్తాడు. అయితే... అతడిని 20 ఏళ్ళ తర్వాత జైలు నుంచి బయటకు వచ్చిన భక్త నాయుడు (తరుణ్ భాస్కర్), కార్పొరేటర్ కావాలని ఆశపడే అతని తమ్ముడు జీవన్ (జీవన్ కుమార్) కిడ్నాప్ చేస్తారు. ఎందుకు? వాళ్ళకు, బొద్దింక పడిన కీడా కోలాకు సంబంధం ఏమిటి? కీడా కోలా కంపెనీ సీఈవో (రవీందర్ విజయ్), అతని దగ్గర పనిచేసే షాట్స్ ('రోడీస్' రఘురామ్) ఏం చేశారు? అసలు, ఆ బొమ్మ కథ ఏంటి? చివరకు ఏమైంది? అనేది సినిమా.

**విశ్లేషణ :**

'పెళ్లి చూపులు', 'ఈ నగరానికి ఏమైంది' కథల్లో యువతరం తమను తాము చూసుకుంది. హీరో క్యారెక్టర్లతో కుర్రాళ్ళు కనెక్ట్ అయ్యారు. అందుకని ఆ సినిమాల గురించి ఇప్పటికీ మాట్లాడతారు. కథ, కథనాలు పక్కన పెడితే... రచయితగా తరుణ్ భాస్కర్ ప్రతిభ సన్నివేశాల్లో కనిపిస్తుంది. 'నా సావు నేను సస్తా! నీకెందుకు?', 'నాగుల పంచమికి సెలవు' సన్నివేశాలు అందుకు చిన్న ఉదాహరణ.సెటిల్డ్ పంచ్, కామెడీ సీన్లు రాయడంలో తరుణ్ భాస్కర్ స్పెషలిస్ట్! ఎట్ ద సేమ్ టైమ్... ఆయన సినిమాల్లో మంచి కథలు కూడా ఉంటాయి. అందుకని, ఐదేళ్ళ విరామం తర్వాత తరుణ్ భాస్కర్ దర్శకత్వం వహించిన 'కీడా కోలా'పై అంచనాలు ఏర్పడ్డాయి.

**, ఈ సినిమా ఎలా ఉందనే విషయానికి వస్తే...**

'కీడా కోలా' ప్రారంభంలోని ఓ సన్నివేశంలో జీవితంలో ముందుచూపు ఉండాలని కారు డ్రైవింగ్ చేస్తున్న తండ్రి వెనుక సీటులో ఉన్న కుమారుడికి చెబుతూ... రోడ్డుపై ముందు ఏం వస్తుందో చూడటం మానేసి వెనక్కి చూడటంతో యాక్సిడెంట్ అయ్యి పైలోకాలకు వెళతారు. ఆ సన్నివేశాన్ని సొసైటీ మీద తరుణ్ భాస్కర్ మార్క్ %డ% టిపికల్ పంచ్ అనుకోవాలి. పైకి కామెడీ సీన్ అనిపించేలా తీసినప్పటికీ... లోతుగా ఆలోచిస్తే నీతులు చెప్పేవాళ్ళు పాటించరని తరుణ్ భాస్కర్ పరోక్షంగా చెప్పారు. రైటింగ్ పరంగా ఇటువంటి మెరుపులు, నవ్వులు సినిమాలో ఉన్నాయి.

'కీడా కోలా'లోని క్యారెక్టర్లు, క్యారెక్టరైజేషన్స్ విషయంలో తరుణ్ భాస్కర్ తన మార్క్ చూపించారు. బార్బీ (బొమ్మ) కోసం 20 లక్షలు ఇచ్చే సందర్భం గానీ, హీరోతో కూల్ డ్రింక్ యాడ్ షూటింగ్ గానీ... ఇలా చెబుతూ వెళితే కొన్ని సీన్లు నవ్విస్తాయి. కానీ, కథగా చూస్తే వెలితి కనబడుతుంది. తరుణ్ భాస్కర్ ముందు సినిమాల్లో ఉన్నంత బలమైన కథ గానీ, కథనం గానీ 'కీడా కోలా'లో కనిపించలేదు. పార్టులు పార్టులుగా సీన్లు నవ్విస్తాయి. అయితే క్యారెక్టరైజేషన్లను బేస్ చేసుకుని బలమైన, కొత్త కథను రాయడంలో తరుణ్ భాస్కర్ అంచనాలను అందుకోలేదు. ముఖ్యంగా క్యారెక్టర్లతో, సన్నివేశాలతో ప్రేక్షకులు కనెక్ట్ కావడం కష్టం. తరుణ్ భాస్కర్ సినిమాలు సాంకేతికంగా ఉన్నత స్థాయిలో ఉంటాయి. 'కీడా కోలా' సినిమాలోనూ టెక్నికల్ స్టాండర్డ్స్ కనిపించాయి. సినిమాటోగ్రఫీ, ప్రొడక్షన్ డిజైన్ బావున్నాయి. నిర్మాణంలో రాజీ పడలేదు. వివేక్ సాగర్ సంగీతంలో క్వాలిటీ ఉంది. సౌండ్ మిక్సింగ్, డిజైన్ బావున్నాయి. కానీ, కొన్నిసార్లు సన్నివేశాలకు నేపథ్య సంగీతానికి సంబంధం లేదనిపిస్తుంది.

**నటీనటులు ఎలా చేశారంటే :**

దర్శక, రచయితగా కంటే నటుడిగా తరుణ్ భాస్కర్ ఎక్కువ ఎంటర్టైన్ చేశారు. బ్లాక్ అండ్ బ్లాక్ లుంగీ షర్ట్ గెటప్ నుంచి యాక్టింగ్ వరకు... ఆయనకు పర్ఫెక్ట్ ప్రజెంటేషన్ కుదిరింది. వీల్ ఛైర్‌కు పరిమితం కావడం మినహా బ్రహ్మానందం పాత్రకు ప్రత్యేకమైన పర్పస్ ఏమీ లేదు. వరదరాజులుగా ఆయన డైలాగ్ డెలివరీలో టైమింగ్ మాత్రం మిస్ కాలేదు. వాస్తు పాత్ర కోసం చైతన్య రావు పడిన కష్టం స్క్రీన్ మీద కనిపించింది.'రోడీస్' షో చూసే ప్రేక్షకులకు తెలుగు సినిమాలో రఘురామ్ కనిపించడం కొంత సంతోషం కలిగించే అంశమే. సన్నివేశాలకు అనుగుణంగా, తమ తమ పాత్రల పరిధి మేరకు జీవన్, రవీందర్ విజయ్, రాగ్ మయూర్ నటించారు. స్టార్ హీరోగా ఆ పాత్రకు కావాల్సిన యాటిట్యూడ్ చూపించారు 'గెటప్' శీను.

**చివరగా చెప్పేది ఏంటంటే :**

'కీడా కోలా'ను తరుణ్ భాస్కర్ ఇంతకు ముందు తీసిన 'పెళ్లి చూపులు', 'ఈ నగరానికి ఏమైంది'తో కంపేర్ చేయలేం. ఆ సినిమాల జానర్స్ వేరు, ఈ సినిమా జానర్ వేరు. అయితే... ఆ సినిమాల స్థాయిలో తరుణ్ భాస్కర్ నుంచి ఆశించే ఫుల్ ఫన్, ఎంటర్టైన్మెంట్ 'కీడా కోలా' ఇవ్వలేదు. అలాగని, పూర్తిగా డిజప్పాయింట్ చేయదు. 'కీడా కోలా'లో నవ్వులు కొన్ని... మెరుపులన్నీ నటుడిగా తరుణ్ భాస్కర్ వే అని చెప్పాలి. ఆ మాస్ కామెడీ ఒక సెక్షన్ ఆఫ్ ఆడియన్స్‌కు బాగా నచ్చుతుంది.


శ్రీలీల